"బాణం" మార్కు పర్ఫూరం బిళ్లలు మరియు "రెయిన్‌బో" "RAIN BOW" అతి సువాసన గల అగరుబత్తీలనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by :-
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St., Bombay 9

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

302149

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 170

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 234
Grams Texmoto

ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 21-9-1965 THE ANDHRA PATRIKA MORNING 4 పుటలు 8 పైసలు

లడఖ్, సిక్కిం సరిహద్దు ప్రాంతాలపై చైనా సేనల కాల్పులు

సంఘర్షణ రెచ్చగొట్టేందుకు పెకింగ్ దుశ్చర్య : మన సేనలు ఎదురుకాల్పులు జరపని వైనం

తమ భూభాగాన్ని అతిక్రమించినట్లు మనపై అక్రమారోపణ : నాథులా మొదలైన కనుమలన్నింటికీ చేరువగా చైనా సైన్యాల రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20.

లడఖ్‌లోని దేమ్‌చోక్ ప్రాంతంలోని దమ్‌బేలేవద సిక్కింలోని నాథులా, దాంగ్ చూయిలా కనుమల ప్రాంతాలలోను మన బలాలను కవ్విస్తూ చైనీస్ సేనలు కాల్పులు జరిపాయి.

భారత సైనికులు ఎదురు కాల్పులు జరపలేదు కాని ఆ విధంగా ఇంకా ఎంతకాలం మన బలాలు ఎదురు కాల్పులు జరపకుండా ఊరుకోగలవో తాను చెప్పజాలనని భారత ప్రభుత్వ అధికార ప్రతినిధి నేటిరాత్రి ఇక్కడ పకటించారు.

లడఖ్‌లోను, టిబెట్‌కు అభిముఖంగా ఉన్న సిక్కింలోను నేరుగా సరిహద్దువరకు చైనా తన సేనలను తరలించింది. చైనీస్ సైనికులు "తగినంత పెద్ద సంఖ్యలోనే" ఉన్నారు.

లడఖ్‌లోని దౌలత్ బేగ్ ఓల్డికి అభిముఖంగా ఉన్న ప్రాంతానికి రావడంతో 20కిలోమీటర్ల నిస్సైన్యీ కృతి మండలంలోకి సేనలను ఎంబోమని తమకైతామే విధించుకొన్న నిబంధనను చైనాయే ఉల్లంఘించింది.

సిక్కిం సరిహద్దున చైనా, భారత సైన్యాల మధ్య సంఘర్షణ జరిగిందట్లు సవచైనా వార్తా సంస్థ వెల్లడించిన వార్త అంబూనా, అమెరికన్ వార్తాసంస్థ ఉదహరించిన వార్తలో నిజం లేదని అధికారులు చెప్పారు.

సిక్కింలో కాని, లడక్‌లో కాని సరిహద్దుకు బాగా సమీపంలో భారత్, చైనాలలో ఎవరి సైన్యాలు పెద్ద సంఖ్యలో లేవు, అని అధికార ప్రతినిధి వివరించారు.

మన సైనికులను కవ్విస్తూ, కొన్ని తూటాలు కాల్చడం మినహా చైనీస్ సైనికులు మరి ఏ ఇతర చర్యలు జరిపినట్లుగా వర్తమానం లేదని ఆయన పేర్కొన్నారు.

సిక్కిం సరిహద్దులోని కనుమ లన్నిటికీ బాగా సమీపంలోకి చైనీస్ దళాలువచ్చాయనీ కొన్నిచోట్ల వారు కందకాలు త్రవ్వుకొంటున్నట్లుకూడా కనిపించిందని మన రక్షణ బలగ ప్రధాన కార్యాలయానికి అందిన తాజా సమాచారం వల్ల తెలుస్తున్నది. దౌలత్ బేగ్‌ఓల్డి వద్దనే కాక,చుమూల్‌కు ఈశాన్యంగా 40 మైళ్ల దూరాన ఉన్న హాట్‌స్ప్రింగ్స్ ప్రాంతాలలో కూడా చైనీస్ సైనికుల సంచరించడం కనిపించింది.

పూంక్ ప్రాంతంలో 50 మంది చైనీయులు గుర్రాలమీద వస్తున్నట్లు కనిపించింది.

వాఖులాలోనూ, సిక్కిం సరిహద్దునా మన స్థావరాలపై నిన్నరాత్రి, టాంక్‌ల ప్రాంతంలో ఈ ఉదయము మన స్థావరాలపై చైనీయులు కాల్పులు సాగించారని న్యూఢిల్లీలో అధికార ప్రతినిధి చెప్పారు. మన సైన్యాలు ఎదురు కాల్పులు జరపలేదని, చైనా భూభాగంలోకి మనసేనలు చొరబడ్డాయనే పెకింగ్ ఆరోపణ అసత్యమని, అటువంటి కవ్వింపువర్తనలు సాగిస్తున్నది చైనీయులేనని ఆయన అన్నారు.

హిమాలయ పర్వతాలలో 14,000 అడుగులకన్నా పైచ్చు ఎత్తునవున్న భారత

(మిగతా 3 వ పేజీలో)

సిక్కిం సరిహద్దులు సురక్షితం

సిక్కిం మహారాజు ఉద్ఘాటన

గాంగ్‌టక్, సెప్టెంబరు 20 : ఎట్టి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనటానికి తమ్మలా సిద్ధంగా వుండాలని, సిక్కిం మహారాజు పాల్డెన్ థొండప్ నంగ్యాల్ నిన్న ఇక్కడ అన్నారు.

తమ దర్బార్ అధికారులతో మాట్లాడుతూ, ప్రజల స్థైర్యం అత్యున్నతంగా వున్నందుకు, తాము చాలా ఆనందిస్తున్నామని ఆయన అన్నారు. సిక్కిం సరిహద్దు సురక్షితంగా నిర్ధారించబడినదనీ, సురక్షితమనీ ఆయన ఉద్ఘాటించారు.

గాంగ్‌టక్‌లో ప్రజాజీవితం నిన్న ప్రశాంతంగానే వున్నది.

సియాల్‌కోటరంగంలో భారత లక్ష్యసిద్ధిమరో 2 స్థావరాలు వశం

పసూర్ ప్రాంతంపై విమాన యుద్ధంలో 6 శత్రుటాంకులు ధ్వంసం: డేరా బాబానక్, కాసూర్‌లలో ఇంకా మన సేనల ముందంజ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 :

సియాల్‌కోట రంగంలో ముందుకు పురోగమిస్తున్న భారతీయ దళాలు శత్రువును ఇంకా తరిమికొడుతున్నాయని అధికార ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు.

మన సైనికులు కొత్త స్థావరాలను స్వాధీనం చేసుకొని, సియాల్‌కోట నుంచి ప్రాథమికంగా గల రైలు మార్గాన్ని, సియాల్‌కోటకు ఉత్తరవైపున గల రహదారులను విచ్ఛిన్నం చేశారు.

సియాల్‌కోట రంగంలో మనసేనలు ఈనెల 18వ తేదీన సుచేత్‌గర్‌కు ఉత్తరంగా రెండు మైళ్ళలో ఉన్న శత్రు స్థావరాలు రెంటిని స్వాధీనం చేసుకొన్నాయి. అయితే ఈ రంగంలో పరిస్థితి మొత్తంమీద స్వచ్ఛతగా ఉంది.

గత 15 రోజులలోనూ మన పదాతి దళాలు శత్రువుపై బాగా దెబ్బతీసి, సియాల్‌కోటరంగంలో చెప్పుకోతగినంత ప్రాంతాన్ని తమ అదీనంలో ఉంచుకొన్నాయి. ఇందువల్ల సియాల్‌కోటనుంచి శత్రువు జమ్మూ వైపు వెళ్ళేందుకు దారిలేకుండా పోయింది. అసలు ఉద్దేశంతోనే మన దళాలు సియాల్‌కోట రంగంలోప్రవేశించాయి.

సియాల్‌కోట రంగంలో సుచేతగర్‌కు ఉత్తరంగా రెండు మైళ్ళలో గల సులాన్, నంద్ ఘార్ అనే రెండు శత్రు స్థావరాలను ఈ నెల 18 న మన దళాలు స్వాధీనం చేసికొన్నాయి.

పసూర్ ప్రాంతం పై నిన్న మధ్యాహ్నం జరిగిన విమాన యుద్ధంలో ఒక గ్నాట్ విమానం నష్టమైంది. ఈ విమానం పైలట్ సురక్షితంగా క్రిందికి దిగివేయడం. ఈ ప్రాంతంలో కేంద్రీకృతమైన పాకిస్తానీ శకటాలపై మన విమానాలు దెబ్బతీసి, ఆరు శత్రు టాంకులను ధ్వంసం చేశాయి. బుర్కీ ప్రాంతంలో శత్రువులు ఆత్మరక్షణ కోసం ఆ ప్రాంతంలోని కాల్వలను తెగగొట్టి జలమయం చేస్తున్నారు.

చావిండాకు వాయవ్యంగా దాదాపు మైళ్ల దూరంలో ఉన్న బటూర్‌దో గ్రామం పశ్చిమంలోని భారతీయ స్థావరంను పాకిస్తానీ సైనికులు ఎదుర్కొన్నారు. ఈ దాడిని మన దళాలు త్రిప్పికొట్టాయి.

జమ్మూ— సియాల్‌కోట సరిహద్దు నుంచి ఐదు మైళ్ల విస్తీర్ణ ప్రాంతాన్ని మన సేనలు గాలిస్తుండగా 37 మంది పాకిస్తానీ సైనికులకు మృత దేహాలు దొరికాయి. అనేక మరతుపాకులు, తేలికరకం మరతుపాకులు, స్టెన్‌గన్స్, రైఫిల్స్, టాంక్ విధ్వంసక తుపాకులు మొదలైనవి కూడా మన సేనలకు చిక్కాయి.

లాహౌర్ రంగంలో ఇచోగిల్ కాల్వపై ఒక పడవను భారత సైనికులు ధ్వంసం చేశారు. కశ్మీర్ రంగంలో మన దళాలు మరి కొన్ని విజయాలను సాధించాయి.

డేరాబాబానానక్ రంగంలో మన సైనికులు పురోగమిస్తూనే ఉన్నారు. హుస్సేన్‌వాలా ప్రాంతంలో శత్రు సైనికులు టాంకులతో మన దళాలను ఎదుర్కొన్నారు. ఈ దాడిని మన వారు త్రిప్పికొట్టారు. శత్రువు పారిపోతూ రెండు టాంకులను వదలిపెట్టి వేశారు.

—:o:—

మహాత్మా భౌతిక దేహానికి అంత్యక్రియలు

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 20 : నిన్న విమాన ప్రమాదంలో మరణించిన వ్యవస్థీయ బల్వంతరాయ్ మెహతా, ఆయన సతీమణి లంత్యక్రియలు నేటిరాత్రి 8. గంటలకు సబర్మతీ నదీతీరాన యదేశ్వర్‌ఘాట్ వద్ద సంపూర్ణ అధికార లాంఛనాలతో జరిగాయి.



మన సైనికులు పట్టుకున్న పాటన్ టాంకులలో ఒక్కటి. దీనిని ఈ నెల 16 వ తేదీన న్యూఢిల్లీకి తీసుకువచ్చారు.

గడువుకు ముందే చైనాచే కాల్పులు

దురాక్రమణధోరణికొనసాగితే గట్టి ప్రతిఘటన : శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 :

చైనా మన సరిహద్దులను దాటి, దురాక్రమణకు తలపడినట్లయితే, భారత దేశం దానిని గట్టిగా ప్రతిఘటించి, పోరాడగలదని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడు పార్లమెంట్‌లో సభ్యుల హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

చైనామనకు పంపిన శ్రీముఖం గడువును 72 గంటలపాటు పొడిగించినప్పటికి, సిక్కిం లోనూ, లడఖ్‌లోనూ మన చౌకీలపై అది కాల్పులను ఇప్పుడే ప్రారంభించడాన్నిబట్టి దాని దురాక్రమణ ఉద్దేశం స్పష్టమవుతున్నదని ఆయన అన్నారు.

సిక్కిం, లడక్‌లలోని మన సరిహద్దు చౌకీలపై కాల్పులను ప్రారంభించిన చైనీయులపై ఎదురు కాల్పులు జరపవలసివచ్చినదిగా భారత సైన్యానికి ఆదేశాలు పంపాక అని శ్రీ నాథ్ పాయ్ అడిగిన ప్రశ్నకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ చైనా కనుక దురాక్రమణకు దిగినట్లయితే మన శక్తినంతటిని వినియోగించి దేశాన్ని రక్షించుకోగలమని చెప్పారు.

శ్రీ శాస్త్రి అంతకుముందు ఈ క్రింది ప్రకటన చేశారు:

"పెకింగ్‌లోని మనదౌత్య ప్రతినిధికి చైనా నిన్న అందజేసిన మరొక లేఖ పూర్తి పాఠాన్ని సభవారి ముందుంచాను.

"చైనా ప్రభుత్వంనుంచి ఇదివరకు అందిన లేఖకు మనం సమాధానాన్ని ఇచ్చే సందర్భంలో, శాంతి పరిరక్షణకు ఉద్దేశించిన వైఖరినే మనం అవలంబించామన్న విషయం సభవారికి తెలుసు. వాస్తవికమైన లేదాపూహాజనితమైన మన ఇబ్బందులను వివరించడానికొనక, పాకిస్తాన్‌తో లాలూచీపడి ఏదోఒక మిషతో మనపై తిరిగి దురాక్రమణ చర్యను ప్రారంభించడానికి చైనా ఎదురు చూస్తున్నదన్న సంగతి పెకింగ్ వైఖరివల్ల స్పష్టమవుతోంది.

"భద్రతామండలి చర్చల ఫలితమేమిటో తెలుసు కొనడం కోసమే అది తన శ్రీముఖం గడువును పెంచినదని మనం అభిప్రాయపడుతున్నాము.

"మనకు పంపిన అనేక లేఖలలో చైనా చేసిన ఆరోపణలు ఎలాంటివంటే, వాటి ఆధారంగా నాగరికతగల ఏ ప్రభుత్వం బలప్రయోగానికి దిగబోదు. ఒకవేళ ఆ ఆరోపణలు నిజమైనప్పటికికూడా వాటినిబట్టి ఏ దేశం దురాక్రమణకు తలపడదు.

"పరిహద్దు సక్రమంగా నుర్తించబడి వివాదాస్పదంకాని ప్రాంతాలలో చైనా భూభాగంలో ఏవైనా కట్టడాలు ఉన్నప్పటికీ, వాటిని భారతదేశమే తొలగించివేయాలని సూచించడం కంటే, తానే(చైనా) తొలగించి వేస్తే పెకింగ్ ప్రభుత్వాన్ని నిరోధించేవారు ఎవరూ ఉండరు. ఒకవేళ మనమే వాటిని తొలగించి వేయాలంటే, మన సైనికులు చైనా భూభాగంలోనికి ప్రవేశించనిదే ఆ పని సాధ్యపడదు.

"తమకు చెందిన పశువులను అపహరించుకొని పోయారన్న లంపేణ ప్రాంతదికగా ఏ ప్రభుత్వమూ మరొక ప్రభుత్వాన్ని బెదరించగలదని ఎవరూ వూహించరాదు. అదేవిధంగా నేలాది టిబెట్టు ఈ దేశములో ఆశ్రయాన్ని కోరి ఉండగా, ఒకరిద్దరిని, తమ అభిమతానికి విరుద్ధంగా నిర్బంధించారన్న సాకుపైకూడా ఏ దేశం

(మిగతా 3 వ పేజీలో)

22 మధ్యాహ్నం 12-30 గం. కు పోరు విరమణ : భారత్, పాక్‌లకు ఆదేశం

నెదర్లాండ్ తీర్మానం పై భద్రతామండలి నిర్ణయం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 20:

భారత్—పాకిస్తాన్ దేశాలు బుధవారం మధ్యాహ్నం 12 30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) పోరు విరమించాలని భద్రతా మండలి నేడు ఆదేశించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 10 ఓట్లు వచ్చాయి ప్రతికూలంగా ఒక్కటి కూడా రాలేదు. జోర్డాన్ ఓటింగ్‌లో పాల్గొనలేదు.

పోరువిరమణ ఉత్తర్వులు ఇచ్చిన తరువాత ఉభయుల సాయుధ బలాలను ఈ ఆగస్టు 5 నాటి చోట్లకు ఉపసంహరించవలసిందే నీ కూడా ఈ తీర్మానం భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలను ఆదేశించింది.

మండలి ఈ తీర్మానంలో కాల్పుల విరమణ, సాయుధసేనల ఉపసంహారం, తనిఖీ చేసేందుకు అవసరమైన సదుపాయాలను సమితి ప్రధాన కార్యదర్శి కల్పించాలని అభ్యర్థించింది. ఆ ప్రాంతంలో పరిస్థితిని విషమించే ఏ చర్యను తీసుకోరాదని అన్నిరాజ్యాలను కోరింది.

నెదర్లాండ్స్ ప్రతిపాదించిన ఈ తీర్మానం సమితి నిబంధనావళిలోని సప్తమాధ్యాయాన్ని ఇదమిత్థంగా పేర్కొన లేదు. శాంతికి ముప్పు ఏర్పడి నప్పుడు, భంగం కలిగినప్పుడు, దురాక్రమణ చర్యలు కొనసాగినప్పుడు భద్రతా మండలి తీసుకొనదగు చర్యలు ఆ అధ్యాయంలో ఉన్నాయి.

భద్రతామండలిలోని 11 మంది సభ్యులు సుమారు 14 గంటలపాటు స్థూలంగా సమాలోచనలు జరిపిన అనంతరం ఈ తీర్మానాన్ని రూపొందించటం జరిగింది. మండలి తెల్లవారుఝామున 1 గంటకు (భారత కాలమానంప్రకారం ఉదయం 10.30 గంటలకు, కాస్త ముందుగా మాత్రమే సమావేశం కాగలిగింది.

నెదర్లాండ్స్ప్రతినిధి శ్రీ జె. జి. డీబన్ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, "ఆసియాలో నెలకొని ఉన్న అంతర్జాతీయ పరిస్థితి దృష్ట్యా, ఇతర ప్రాంతాలకు ఈ పోరాటం విస్తరణను నిరోధించటం అత్యంతఆవశ్యకమన్న" భావం మండలి సభ్యులందరిలోనూ ప్రధానంగా పని చేసిందని చెప్పారు.

"నిగూఢమైన కాశ్మీర్ రాజకీయ సమస్య" కు పరిష్కార మార్గాలను కనుగొనటం రెండవ ముఖ్య లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు.

ఈ తీర్మానం పై వోటింగ్ జరిగే ముందు పాకిస్తానీ న్యాయశాఖా మంత్రి శ్రీ ఎస్. ఎం. జాఫర్ మాట్లాడుతూ కాశ్మీర్ ప్రజలను తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునేందుకు అనుమతించటం మండలికి గల "ప్రష్టమైన విధి" అని చెప్పారు.

"ఈ తీర్మానాన్ని అమలు చేసేందుకు, శాంతియుత పరిష్కారాన్ని సాధించేందుకు శాయశక్తులా కృషి చేయవలసిందని, ఆ మీదట భద్రతామండలికి నివేదిక సమర్పించవలసిందని సమితి ప్రధాన కార్యదర్శి" ని తీర్మానం అర్థించింది.

"కాశ్మీర్‌విషయంలోనూ, తత్సంబంధమైన ఇతర విషయాలలోనూ అనదిష్ట్రంగా ఉన్న విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు తొలి చర్యగా వెంటనే పోరు విరమించటం అత్యవసరమని భద్రతామండలికి నమ్మకం కలిగినట్లు తీర్మానం పీఠిక పేర్కొన్నది.

వోటింగ్ జరిగే ముందు శ్రీ జాఫర్ రెండవ సారి ప్రసంగిస్తూ, తీర్మానంలో గల అంశాలకు తీవ్ర అభిక్షేపణ తెల్పారు.

(మిగతా 2 వ పేజీలో)

జోధ్‌ఘార్‌పై వెయ్యి పౌనుల బాంబులు

జైపూర్, సెప్టెంబరు 20 : ఒక పాకిస్తానీ విమానం నేటి తెల్లవారుఝామున జోధ్‌పూర్‌మీదికి రెండుదఫాలు వచ్చింది. మొత్తం 12 బాంబులు వేసింది. అందులో రెండు వెయ్యిపౌనుల బాంబులు వున్నాయి.

మన విమాన వ్యతిరేక తతఘ్నులు వెంటనే కాల్పులజరిపి, శత్రువిమానాలనుతరిమివేశాయి.

కాశ్మీర్‌పై చర్చలకు అగ్రరాజ్యాల హామీ

ఆతర్వాతనే యుద్ధ విరమణకు అయూబ్‌ఖాన్ అంగీకరించే సూచన

రావల్పిండి, సెప్టెంబరు 20 : భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ విరమణకై భద్రతా మండలి చేసిన విజ్ఞప్తిపట్ల తమ వైఖరిని పరిశీలించే నిమిత్తం పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేటిరాత్రి అత్యవసరముగా మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఐక్యరాజ్య సమితి చర్యను గురించి విదేశాంగమంత్రి శ్రీ జెడ్.ఎ. భుట్టోతోను, తదితర మంత్రులతోను మంతనాలు జరిపిన అనంతరము నేటిరాత్రి 6.30 గంటలకు శ్రీ అయూబ్‌ఖాన్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

భద్రతామండలి తీర్మానం : పాక్ అధికారవర్గాలఅసంతృప్తి

భద్రతామండలి తీర్మానంలో తిరిగి కాశ్మీర్ సమస్యను గురించి ప్రస్తావించనందుకు పాకిస్తాన్ అధికారవర్గాలవారు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

యుద్ధవిరమణ అనంతరం కాశ్మీరు సమస్యను పరిష్కరించుకొనేందుకుఉపయుక్తమైనసంప్రతింపులు జరగడానికి అగ్రరాజ్యాలు ఇచ్చితమైన హామీలను ఇవ్వాలని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పట్టుబట్టి నమ్మునని దౌత్యవర్గాలవారు అంటున్నారు.

పాకిస్తాన్‌కు జపాన్ ప్రధాని హితవు

టోక్యో, సెప్టెంబరు 20 : భారత్—పాకిస్తాన్‌ల మధ్య పోరాటంపై భద్రతామండలి చేసిన విజ్ఞప్తిని పాటించవలసిందిగా, జపాన్ ప్రధాని శ్రీ ఇసాకోసాటో నేడు పాకిస్తాన్‌కు సలహా ఇచ్చారు.

కేరళ తీరంలో గుర్తుతెలియని జలాంతర్గామి

త్రిచూర్, సెప్టెంబరు 20 : కేరళలోచవ్‌ఘాట్ తీరంలో నేటి ఉదయం గుర్తుతెలియని జలాంతర్గామి ఒకటి కన్పించినదని త్రిచూర్‌జిల్లా కలెక్టరు ఇక్కడ పత్రికలవారికి వెల్లడించారు.

కొంతమంది జాలర్లు ఈ జలాంతర్గామిని చూశారని, వారికి జలాంతర్గామి పొగగొట్టం కన్పించినదని, అది దక్షిణం వైపుగా ప్రయాణం చేయడంకూడా వారు చూశారని ఆయన తెలిపారు.

ఈ విషయాన్ని గురించి కొచ్చిన్ పోర్టు స్థావరం ప్రధానాధికారికి లెఫ్టీ, పిన్నాయిలోని నౌకా నిఘా కేంద్రాలకు వర్తమానం పంపామని ఆయన చెప్పారు.

జలాంతర్గామి చవ్‌ఘాట్ తీరానికి 20 మైళ్ల దూరంలో కన్పించినట్లు ఆయన తెలిపారు.

కేరళ మంత్రివర్గ అత్యవసర చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : చైనా కొత్తగా సంధించిన 'పత్రాన్ని' పరిశీలించి చర్చించే నిమిత్తం కేంద్రమంత్రివర్గం అత్యవసర సంఘం నేటి ఉదయం యిక్కడ సమావేశమైంది.

గుజరాత్ ముఖ్యమంత్రి విమానం కూల్చివేత

కాల్పులు జరిపిన విమానం పాకిస్తాన్ వైపుగా వెళ్లిపోయినట్లు అధికారుల ప్రకటన

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 20 :

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా, ఆయన బృందం నిన్న ప్రయాణించిన విమానాన్ని, గుర్తుతెలియని రెండు విమానాలు కూల్చివేసినట్లు విచారణలో వెల్లడైందని, రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

గుర్తు తెలియని రెండు విమానాలు, ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న విమానాన్ని వెంట తరమటం, ఈ ప్రాంతంలోని గ్రామస్థులు చూశారని, అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ముఖ్యమంత్రి విమానంకన్నా ఎక్కువ ఎత్తులో ఎగురుతున్న, గుర్తు తెలియని విమానం, శ్రీ మెహతా విమానంతో సమాంతరమైన ఎత్తుకు వచ్చి కాల్పులు జరిపి, పశ్చిమ పాకిస్తాన్‌లోని బాడిన్ వైపుగా వెళ్లిపోయింది.

విమానంపై ప్రయోగించబడిన కొన్ని గుండ్లు, గుండ్ల తునకలు విమాన శిథిలాలలో కనిపించినట్లు కూడా తెలుస్తున్నది.

భుజకు అరవై మైళ్ల దూరంలో, కచ్ జిల్లాలోని నాలియా పరిసరాల్లో ఉన్న మతాలీ గ్రామం వద్ద, శ్రీ మెహతా ప్రయాణించిన విమానం అగ్ని జ్వాలలు కక్కుతూ కూలిపోయి కనిపించింది.

ఇదివరలో తెలిపినట్లుగా ఆయనతో పాటు మరి ఆరుగురు కాక, మొత్తం ఎనిమిది మంది విమానంలో

(మిగతా 2 వ పేజీలో)

న్యూయార్క్ ధరలు
న్యూయార్క్, సెప్టెంబర్ 20
పౌండు ధర 29.85
ముగింపు ధర

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద బ॥ ఏకాదశి 1965 సం. సెప్టెంబరు: 21 మంగళవారం మంగళి ఏకాదశి. రా. 6—10; పుష్య మి. రా. 6—31; వర్జ్యం: లేదు.

1965 సం. సెప్టెంబరు: 22 బుధవారం బుధ ద్వాదశి: ప. 3—35; ఆశ్రేష: సా. 4—40; వర్జ్యం: ఉ. 6—20 మొదలు 7—49 వరకు తె. 3—48 మొదలు 5—17 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకుం దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద బ॥ ఏకాదశి మంగళవారం

ఘోర సంఘటన

—:o:—

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతిరాయ్ మెహతా ఆయన సతీమణి అహ్మదాబాద్ నుంచి మితాపూర్ వెడుతూ మార్గ మధ్యంలో విమానం కూలి దుర్మరణం పాలైనారన్న వార్త దేశాన్ని విషాద విభ్రమాలలో ముంచి వేసింది మంత్రులు, ఉన్నతాధికారులు ప్రయాణించే విమానాల విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకోవడం సహజం అటువంటి మెహతా విమానం పట్టంగలు 2 గంటల వేళ ఎలా కూలిపోయిందో అర్థం కాదు గుజరాత్ ప్రభుత్వానికి అందిన ప్రాథమిక సమాచారం మేరకు మెహతా విమానాన్ని కిరాయి విమానాలు తిరిగే కూల్చివేసినట్లు తెలిసింది నిజమైతే ఇంతటి ఘోర నేరానికి దర్యం మరొకటి లేదు యుద్ధ రంగంలో భారతి సైన్యాలభాటికి ఆగలేక ఎరం పరగా సరోజయాలు పొందుతున్న కొలదీ, పాకిస్తాన్ యుక్తాయుక్త జ్ఞానాన్ని కోల్పోయి ఉన్మాదిగా వ్యవహరిస్తున్న తీరు చూస్తునే ఉన్నాం భారతదేశానికి స్థావరాలపై దాడి చేయగల ధైర్యం లేక పిరికిపందవలె సుదూర శ్రేణి దూరంగా ఉన్న గ్రామాలపైనా, పట్టణాలపైనా, ఆఖరికి ఆస్పత్రులపైనా వెయ్యేసి బాంబులు గుప్పించి అమాయక ప్రజలను దండి చేయడం, పవిత్రమైన మసీదుల మీద, దర్గాలు గురుద్వారాల మీద బాంబులు వేసి ధ్వంసం చేయడం పాకిస్తాన్‌కు ఎరిపాటి అయింది. ఉటుంటుంటుంటి తిమకు అందుబాటులో ఉన్న కచ్ ప్రాంతంమీదుగా మెహతా విమానం వెళ్తున్నప్పుడు పాక్ విమానాలు వెళ్ళటం కూల్చి వేయడం జరిగితే ఆశ్చర్యపడవలసిందేమీ లేదు కాగా ముందు ముందు ఇలాంటి ఘోరాలు జరగకుండా కట్టుదిట్టమైన జాగ్రత్త తీసుకోవడం అవసరం ఇప్పుడీ ఈ దుర్ఘటనను హేద్పరికగా గ్రహించి పౌర విమానాలకు కూడా ముఖ్యంగా పాకిస్తాన్ భూభాగానికి సమీపంగా వెళ్లే ప్రయాణీకుల విమానాలకు యుద్ధ విమానాల రక్షణ ఏర్పాటు చేయడం సాధ్యమైనంత వరకు ంగ్ ప్రయాణ విమానం పర్యీసులను తగిలి చేయడం గురించి ఆలోచించాలి వారికు లెవరు ఇట్టి ప్రమాదకర పరిస్థితులలో ప్రయాణాలు చేయవలసి అంతి మంచిది కూడా కాదు

(శ్రీ మెహతాలా, దేశ రక్షణ పోరాటంలో యోధుని వలె శత్రువుచేతిలో వీరస్వర్గ మలంకరించారు స్వాతంత్ర్యోద్యమంలో పెక్కు పర్యాయాలు జైలుకు వెళ్ళి నానా క్లేశాలు అనుభవించారు స్వాతంత్ర్యం లభించిన తరువాత దేశ భవిష్యత్తును రూపొందించే కార్యక్రమంలో కూడా ప్రముఖపాత్ర నిర్వహించారు కడచిన రెండేళ్ళగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ ఆ రాష్ట్ర అభ్యుదయానికి ఎంతో తోడ్పడ్డారు. ఈనాడు దేశంలో అమలులో ఉన్న ఎంచాయతీ రాజ్య వ్యవస్థ ఆయన రూపొందించి సవే ఉటువంటి దేశభక్తుడు, పరిపాలనా దక్షుడు, అయిన వ్యక్తి గలిగిపడం గుజరాత్ కేగాక మొత్తం దేశానికి పెద్దలోటు వారి దుర్మరణానికి విచారిస్తూ, వారికుటుంబానికి మా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నాము

భద్రతామండలి ఆదేశం

(1 వ పేజీ తరువాయి)

మండలి దానిని తిరస్కరించాలని ఆయన కోరారు.

భారత విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ప్రసంగిస్తూ,పోరు విరమణకు సంబంధించిన సంతవరకు ఈ తీర్మానాన్ని భారత్‌కు వర్తింపజేయరాదనీ భారత్ ఇదివరకే అందుకు అంగీకరించిందనీ చెప్పారు.

"పోరు విరమణకు సంబంధించినంతవరకూ ఆ తీర్మానాన్ని పాకిస్తాన్‌కు మాత్రమే వర్తింపజేయవలసి ఉంటుంది. పాకిస్తాన్ పోరు విరమణకు అంగీకరించలేదు." అని కూడా ఆయన విశదం చేశారు.

పోరు విరమణ అనులు కాక మునుపే కొత్త సంఘర్షణ ప్రారంభం కాగలదని పాకిస్తాన్ అప్పుడే బెదరించిందని శ్రీ చాగ్లా ప్రకటించారు.

"కాశ్మీర్ సమస్య పరిష్కారం కాక పోతే, ఇంతకంటే విస్తృతమైన పోరాటం మళ్ళీమొదటి ప్రారంభం కావటం తథ్యమని పాకిస్తాన్ ప్రతినిధి చెప్పనేవెప్పారు." అని శ్రీ చాగ్లా, మండలికి తెలియ జేశారు.

"బెదరింపు రూపే వచ్చింది. శాంతియుతమైన అంతర్జాతీయ అపగాహన పట్ల పాకిస్తాన్‌కు గల అభిమానం ఏ పాటిదో దీని వల్ల తెలుస్తోంది." అని కూడాభారత విద్యా మంత్రి స్పష్టం చేశారు.

మండలి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ జె. గోల్డ్‌బర్గ్ మాట్లాడుతూ, పరిస్థితి చిత్రమైనదే కాబట్టి, తీర్మానం కూడా విశిష్టమైనది" గానే ఉన్నదని చెప్పారు.

ఇది భారత ఉపఖండానికే కాక, అంతర్జాతీయ సమాజానికి కూడా అత్యంత ప్రధానమైన దని శ్రీ గోల్డ్‌బర్గ్ అన్నారు.

ఈ తీర్మానంలో ప్రయోగించిన "ఆదేశం" అన్న పదాన్ని "సర్వం సమాధికారం కల దేశాల విషయంలో చులకనగా ప్రయోగించేది కాదనీ" అయితే ఇది ఉభయ దేశాల సార్వభౌమాధికారానికి ఏ విధంగాను భంగకరం కాదనీ ఆయన చెప్పారు.

"మండలి నిర్ణయించిన గడువులోగా పోరాటం అంతమై తీరాలి"

ఈ తీర్మానం"సమ దృష్టితో" చేసిందని శ్రీ గోల్డ్‌బర్గ్ అభివర్ణించారు.

"ఈ తీర్మానాన్ని ఏ లక్ష్యంతో రూపొందించి, ఆమోదించటం జరిగిందో, ఆ లక్ష్యంతోనే దీని సారాంశాన్ని పూర్తిగా అమలు చేయటం ఆయా ప్రభుత్వాలకు ఇప్పుడు విధాయకం అయింది." అని ఆయన ప్రకటించారు.

"శాంతి సాధనలోనూ, తమ చిక్కుల పరిష్కారానికి శాంతియుత మార్గాలను వినియోగించుకొనటంలోనూ ఇది ఏ దేశాన్ని, ప్రజలను బాధించదు" అని కూడా ఆయన అన్నారు.

జోర్డాన్ ప్రతినిధి డా. పరిర్‌సాదీ ప్రసంగిస్తూ ఈ తీర్మానంలో "పొందిక, వాస్తవికత కొరవడ్డాయి"ని ఫిర్యాదు చేశారు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ విషయమై సమితి గతంలో చేసిన తీర్మానాల ప్రసక్తి లేకుండా, భద్రతామండలి ఆదేశం మీద జరిగే చర్చలు "ఫలప్రదం కాజాలవ"ని ఆయన చెప్పారు.

ఫ్రాన్స్ ప్రతినిధి శ్రీరోజర్ సెడౌ మాట్లాడుతూ ఈ తీర్మానంలో రెండు ప్రధానాంశాలున్నాయని తెల్పారు.

"పోరు విరమణకు ఆదేశం, ఈ క్లిష్టత పరిస్థితికి మూల కారణమైన రాజకీయ సమస్యపై మండలికి గల ఆసక్తి" అన్నదే ఈ రెండు అంశాలు అని ఆయన వివరించారు.

ఫ్రాన్స్ ఈ రెండు అంశాలకు సమానమైన ప్రాధాన్యం ఇస్తున్నదనీ, ఇవి అవినాభావ సంబంధం కలిగినవనీ ఫ్రాన్స్ భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

యాదృచ్ఛికంగా, కట్టు దిట్టమైన కృషి జరపటం అవసరమున్న విషయం మండలి గుర్తించటం అత్యంతావశ్యకం" అని ఆయన విశదంచేశారు

చైనాకు అగ్రరాజ్యాల హెచ్చరికప్రతిపాదన

—బ్రిటన్ విముఖత

వాషింగ్టన్, సెప్టెంబరు 20:

భారతదేశంమీద దాడిచేస్తే, తగిన ఫలితాలను అనుభవించవలసివస్తుందని కమ్యూనిస్టు చైనాను హెచ్చరిస్తూ బ్రిటన్, తదితర అగ్రరాజ్యాలు సమష్టి ప్రకటన చేయాలన్న సూచనను బ్రిటిష్ ప్రధాని విల్సన్ నిరాకరించారు

"ఏకపక్షంగా, వరసగా ఇచ్చే అనేక ప్రకటనల ఫలితం కమ్యూనిస్టు చైనామీద వుంటుందని నేను అనుకొనను" అని కూడా బ్రిటిష్ ప్రధాని అన్నారు.

భారత్‌ను కమ్యూనిస్టు చైనా బెదిరిస్తున్నంతమాత్రాన, బహుజ్యసమితిలో పెకింగుకు సభ్యత్వమివ్వాలన్న బ్రిటిష్ వైఖరిలో మార్పురాదని కూడా శ్రీ విల్సన్ స్పష్టం చేశారు.

భారత్‌కు దూరంగా వుండాలని కమ్యూనిస్టు చైనాను హెచ్చరిస్తూ, బ్రిటన్, అమెరికా, రష్యాలు సమష్టిగా ఒక హెచ్చరిక చేయాలని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ మూడు దేశాలకు సూచించినట్టు వాషింగ్టన్‌వార్త.

"చైనావారి శ్రీముఖం ప్రమాద భరితమైనదేగాని మేము దాని పట్ల విపరీత భయాందోళన పొందటం లేదు" అని ఒక టెలివిజన్ ప్రసంగంలో బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ అన్నారు.

సమితి ద్వారానే పాకిస్తాన్ భారత్‌ల వైరం పరిష్కారం కావాలని మరోసారి శ్రీ విల్సన్ యీ సందర్భంలో అన్నారు. అయితే రష్యా కృషికి యితరత్రా జరిగే కృషికి స్వాగతం వుంటుంది. అంతమాత్రాన కామన్వెల్త్ సంఘం కృషిలాంటిది కావాలని అనుకోవడం లేదు." అని శ్రీ విల్సన్ పేర్కొన్నారు.

"శాస్త్రి, అయూబ్‌లకు శ్రీ కోసిగిన్ పంపిన అహ్వానాన్ని మండలి మన్నిస్తే మేము అదే మార్గంలో పోతాము. ఏది ఏమైనా మేము మాత్రం మండలి నిర్ణయాలకు బద్ధులమవుతాము." అని బ్రిటిష్ ప్రధాని పక్కాణించారు.

చైనా ఎదుర్కొంటే ఏం చేయాలి అనేది అమెరికాతో చర్చించేగాం భారత్‌కు ఆయుధాలను దిగుమతి చేయడం నిలిపి వేశామని, అలాగే పాకిస్తాన్‌కు సరఫరా ఆపివేశామని శ్రీ విల్సన్ ఈ సందర్భంలో పేర్కొన్నారు.

మండలి ఒక వేళ ఆయుధాలను పంపడం ఆపు చేయమని చెపితే తాము మానివేయడమే గాక, రక్షణ కూడా యివ్వ వద్దని ఒత్తిడి చేస్తామని శ్రీ విల్సన్ అన్నారు.

"చైనా దాడి చేస్తే భారత్‌కు సహాయం చేస్తామనే వాగ్దానం ఏదైనా భారత్‌కు లోడ చేసి వున్నారా? అన్న ప్రశ్నకు శ్రీ విల్సన్ 1962 చైనా దాడి సందర్భంలో ఆ విషయం స్పష్టం చేశామని "మేము చైనా దాడిని ఎదుర్కొనేందుకు భారత్‌కు సహాయం చేస్తామని" జవాబు చెప్పారు.

చెనా 'శ్రీముఖం' గడువు పొడిగింపు

అమెరికన్ వర్గాల వైఖరి

వాషింగ్టన్, సెప్టెంబర్ 19: చైనా శ్రీముఖం గడువు పొడగింపు వాషింగ్టన్‌ర మరీ అంత ఆశ్చర్య కరంగా రలేదు. వారను కొన్నట్లే చైనా కనీసం తొలదశలో భారత్‌కు రాజకీయంగాను మానసికంగానుబత్తిడినికల్పించి ఆ సంక్షోభం మధ్య పాకిస్తాన్ భారత్‌ల వైరాన్ని సమసి పోకుండా చూడాలనే చైనా యత్నాన్ని యిది ధృవపర్చిందని అధికార వర్గాలు అంటున్నాయి.

అమెరికా ఆయుధాల సరఫరా జోక్యం అవసరమయ్యేటంత మేర చైనా దాడి చేయదని యీసారి అది సిద్ధించి టిబెట్ సరిహద్దుంకే పరిమిత దాడి చేయవచ్చుననీ కూడా వారను కుంటున్నారు.

'అవసరమైతే రష్యా సహాయం కోరుతాం'

మాస్కోలో కౌల్ వివరణ

మాస్కో, సెప్టెంబర్ 19: చైనా భారత్‌ను ఎదుర్కొన్నప్పుడు, భారత్ తన ప్రాదేశిక సమగ్రతను కాపాడుకొనేటందుకు గట్టిగా పోరాడి తీరుతుందని, యీ సందర్భంలో అవసరమైతే సోవియట్ యూనియన్ ఆదిగాగల తన మిత్రదేశాల సహాయం అభ్యర్థించగలదని , మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నేడు రష్యా ఉప విదేశాంగ మంత్రి శ్రీ కుజెంత్సోవ్‌తో జరిపిన చర్చలలో వివరించారు.

శ్రీ కుజెంత్సోవ్‌కు శ్రీ కౌల్, చైనా భారత్‌కు అంద జేసిన శ్రీముఖం లోని విషయాలను వివరించారు.

కౌల్‌కు గ్రోమికో హామీ

అంతకు పూర్వం న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్తూ ఉన్న శ్రీ గ్రోమికో శ్రీ కౌల్ తమకు తెలియజేసినవిషయం— భారత దేశం పాకిస్తాన్‌తో పోరాటాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనేటందుకు సిద్ధంగా ఉన్నది"— అన్నదాన్ని మండలి చర్చల సందర్భంలో జ్ఞాపకం ఉంచుకుంటామని హామీ యిచ్చారు. సోవియట్ విదేశాంగ మంత్రి సమితిపర్యవేక్షణ సమావేశంలో పాల్గొనే నిమిత్తం రష్యా ప్రాతినిధ్యాన్ని తీసుకుని న్యూయార్క్ వెళ్తున్నారు.

శ్రీ కౌల్ ఆయనకు ముఖ్యంగా, భారత్ పోరువిరమణకు అంగీకరించడాన్ని పాకిస్తాన్ తిరస్కరించడాన్ని శ్రీ గ్రోమికో దృష్టికి బాగా తెచ్చారు. శ్రీ గ్రోమికో సోవియట్ యూనియన్‌కు భారత్ పై సానుభూతి ఉన్నదని కాశ్మీర్ విషయంలో దాని వైఖరి ఎంత మాత్రమూమారలేదని శ్రీ కౌల్‌కు వివరించారని తెలుస్తోంది.

అదేవిషయాన్ని శ్రీ కుజెంత్సోవ్ కూడా పునరుద్ఘాటించారని తెలుస్తోంది.

బ్రిటిషు మంత్రి వాషింగటన్ పయనం

లండన్, సెప్టెంబర్ 20: కామన్వెల్త్ సత్సంబంధాలమంత్రి శ్రీ క్లైడ్విన్ హ్యూగ్స్ వాషింగ్టన్‌కు బయలుదేరే ముందు చైనా శ్రీముఖం గడువు పొడిగింపు పై వ్యాఖ్యానం చేస్తూ "బహుశాపరిస్థితుల ఒత్తిడిని బట్టే అలా చేసి ఉండాలి" అన్నారు.

ఆయన వాషింగ్టన్ మీదుగా కామన్వెల్త్ అర్థికమంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం జమైకా వెళ్తారు. వాషింగ్టన్‌లో ఆ యన శ్రీ డీన్‌రస్క్‌తో ముఖ్యంగా చైనా శ్రీముఖం దృష్ట్యా, ఇంగ్లాండు అమెరికాలు భారతకు పంపే ఆయుధాల పై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే విషయమే మాట్లాడతారని బ్రిటిషు వర్గాలు చెపుతున్నారు.

మలేసియా సమర్థన

(4 వ పేజీ తరువాయి)

పోరుతు యుద్ధవిరమణకు తాముసిద్ధంగా వున్నామని భారత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి, ఉథాంట్‌కు తెలియజేశారని, కాగా పాకిస్తాన్ షరతులను విధించినదని ఆయన చెప్పారు.

భద్రతామండలి సామర్థ్యానికి ప్రస్తుత పోరాటం ఒక పరీక్షవంటిదని ఆయన అన్నారు.

భారత పాకిస్తాన్ దేశాలతో తమ దేశానికి అత్యంత స్నేహపూర్వక సంబంధాలు ఉన్నందున ఏ దేశాన్ని తాము విమర్శించబోవటంలేదని మలేసియా ప్రతినిధి శ్రీ రమణి అన్నారు.

"భారత పాకిస్తాన్ దేశాలలో ఒకదానిపై మరొకటి చేసే ఆరోపణలను నేను తిరస్కరించను, అమోదించను .

సమితి ప్రధాన కార్యదర్శి సమర్పించిన నివేదికలు మనముందు ఉన్నాయి. అవి నిష్పక్షపాతంగాను అసలు విషయాలు తెలిపేవిగానూ ఉన్నాయి. ఆ నివేదికలనుబట్టి చూడగా ఆగస్టు 5వ తేదీన పాకిస్తాన్ అతిక్రమణదారులు భారత భూభాగాలలోనికి ప్రవేశించి ఆ తర్వాత రోజులో భారత స్థావరాలపై దాడిచేశారని తెలుస్తున్నది .

"ఇటువంటి సంఘటనలు జరిగిన సమ్మటనే సమితి ఇచ్చిన వాగ్దానం ప్రకారం తాము కాల్పిల్ ప్రాంతంలో భాళీ చేసిన స్థావరాలను తిరిగి ఆక్రమించుకొనేందుకు భారత దళాలు కాల్పుల విరమణ రేఖను దాట వలసి వచ్చింది .

జనరల్ నిమ్మో అయిన సహచరులు సమర్పించిన నివేదిక ప్రకారం పాక్ అతిక్రమణదారుల సంఖ్య 40 నుంచి 70కి అటుతర్వాత అతివేగంగా వెయ్యికి పెరిగింది. ఈ చర్యలు కేవలం ఆత్మరక్షణకే పాకిస్తాన్ చేసిందనుకోవటం సబబుగా కనిపించటంలేదు . "పాకిస్తాన్ జరిపిన ఇటువంటి చర్యలవలననే సెప్టెంబరు మొదటినాటికి పరిస్థితి పూర్తిగా చేయిదాటి పోయింది .

"భద్రతామండలి ఒక న్యాయస్థానం కాదు. అయితే తమకు నివేదించబడిన విషయాలన్నింటిని మండలి దృష్టిలో పెట్టుకోవాలి. ఒకవిధంగా న్యాయస్థానంగా కూడా వ్యవహరించాలి .

"ఆసియాలో విప్లవం జరిగేందుకు అవసరమైన వాతావరణం సృష్టించటానికి ఇప్పుడు పూర్తిగా చర్యలు తీసుకొనబడినవి. ఈ చర్యలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు సైతం విస్తరించబడుతున్నవి .

"అతిక్రమణదారులను పంపాలనే ఆరోపణకు పాకిస్తాన్ సూటిగా సమాధానం ఇవ్వకుండా దానిని అస్పష్టంగా తిరస్కరించి కాశ్మీరు ప్రజలకు స్వయం నిర్ణయ హక్కును కలుగజేయటానికి భారతదేశం తిరస్కరించిన విషయం పరిశీలించమని మండలిని కోరింది. 1948 నుండి పాక్ ఈ వాదనే కొనసాగించింది .

"మలేసియా ప్రతినిధిగా నేను పాక్ వాదనను అంగీకరించలేను. పాకిస్తాన్ ఆరోపణకు సరి అయిన సమయంలో తాను సమాధానం ఇవ్వగలనని భారతదేశం సమాధానం చెప్పింది" అని శ్రీ రమణి తమ ప్రసంగంలో అన్నారు.

చైనా ముప్పు: కొలంబో రాజ్యాలకు శాస్త్రి విజ్ఞప్తి

శ్రీలంక ప్రధానికి భారత ప్రధాని లేఖ

కొలంబో, సెప్టెంబరు 20

"ఇటువంటి శ్రీముఖంలో చైనా పేర్కొన్నట్టి 'మరి చిన్న విషయాల పై, పెద్ద యెత్తున యుద్ధానికి సన్నద్ధమై వస్తూ వున్న చైనాను కొలంబో రాజ్యాలు తమ పలుకుబడి వినియోగించి అట్టి బలప్రయోగానికి పూనుకోకుండా నిరోధించే కృషి చేయాలి అని కోరుతూ భారత ప్రధాని శ్రీ శాస్త్రి కొలంబో రాజ్యాలకు లేఖలు వ్రాశారు.

శనివారంరాత్రి అత్యవసరంగా ప్రధాని శ్రీ శాస్త్రి, శ్రీలంక ప్రధానిసిరి వ్రాసిన 'సందేశలేఖ'ను శ్రీలంకలోని భారత హైకమిషనర్ ఆయనకు అందజేశారు.

1962 నాటి చైనా—భారత్ ఘర్షణలో అప్పటి ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో బండారనాయకే ఆధ్వర్యంలో శ్రీలంక కొలంబో రాజ్యాల సమావేశానికి పూనుకున్నది.

శ్రీలంక విదేశాంగ వ్యవహారాలమంత్రికి భారత ప్రభుత్వం, మొన్నటి చైనా శ్రీముఖానికి తాము పంపిన సమాధానంయొక్క వివరాలను, ఆ సంబంధంలో పార్లమెంటులో ప్రధాని శ్రీ శాస్త్రి చేసిన ప్రసంగాన్ని కూడా అందజేసింది.

ఇది యిలా వుండగా, చైనా భారత్‌పై తాను యిప్పుడు చేస్తున్న ఆరోపణల గురించి కొలంబో రాజ్యాలకేదేనా సమాచారం అంద చేసినదో లేదో తెలియడంలేదు.

శ్రీలంక ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకేకు భారత ప్రధాని అందజేసిన లేఖపై ఆయన అభిప్రాయం వెంటనే యేమీ తెలియకపోయినప్పటికి యిక్కడి పరిశీలకులుమాత్రం కొలంబో రాజ్యాలు యిప్పుడున్న పరిస్థితులలో సంయుక్తంగా ఏదేనా కృషిచేయగలరా ? అనే సందేహం వెలిబుచ్చుతున్నారు.

ఎందుకంటే, ఆరు కొలంబో రాజ్యాలలోను ఒక్కటైన ఇండోనేసియా, పాకిస్తాన్, చైనాల 'పక్షపాతి' అయిపోయింది. అయితే యీ రాజ్యాలు వ్యక్తిగతహోదాలో నేవేరుగా ప్రయత్నాలు చేయడానికిగల అవకాశాలను పరిశీలకులు కాదనలేకపోవడంలేదు. అట్టి అవకాశాలుండవచ్చును.

సమితి ద్వారా భారత్‌కు తగిన సహాయం

సమితి, సెప్టెంబరు 20: కమ్యూనిస్టు చైనా కనక భారీ ఎత్తున భారత్ మీద దాడి చేసినప్పుడు, అమెరికా గాని, మరొకరు గాని ముందుకు వచ్చి ఎదురు దెబ్బ తీయటం అనేది బహుజ్యసమితి అధ్యర్థాన లేదా అలాంటి "రక్షణ కవచం" ద్వారా జరుగుతుందని సమితిలోని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇలా జరిగినప్పుడు సోవియట్ రష్యా రాజకీయంగా విడిగా ఉండడానికి వీలు కలుగుతుందని, చైనాను సమర్థించడం లేదా భారత్‌కు దూరం కావడం వగైరా తప్పనిసరి పరిస్థితులు ఏర్పడకుండా చేయవచ్చునని భావిస్తున్నారు.

ఇందుకు సంబంధించిన సమాలోచనలు వివిధ రాజధానులలో జరుగుతున్నట్లు తూర్పు ఐరోపా రాజ్యాల దౌత్య వర్గాలద్వారా తెలుస్తున్నది.

తిరస్కరించడాన్ని శ్రీ గ్రోమికో దృష్టికి బాగా తెచ్చారు. శ్రీ గ్రోమికో సోవియట్ యూనియన్‌కు భారత్ పై సానుభూతి ఉన్నదని కాశ్మీర్ విషయంలో దాని వైఖరి ఎంత మాత్రమూమారలేదని శ్రీ కౌల్‌కు వివరించారని తెలుస్తోంది.

అదేవిషయాన్ని శ్రీ కుజెంత్సోవ్ కూడా పునరుద్ఘాటించారని తెలుస్తోంది.

సమితి సర్వసభ్య సమావేశాలు

మంగళవారం నుంచి ప్రారంభం

న్యూయార్క్, సెప్టెంబరు 19 :భారత—పాక్ పోరాటం, వియత్నాంలో సంఘర్షణలకు సంబంధించిన ఉద్రిక్త వాతావరణంలో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం మంగళవారం ప్రారంభం అవుతూవుంది. ఈ సంస్థ 20 సంవత్సరాల చరిత్రలోను ఈ సమావేశం అత్యంత ప్రధానమైనదిగా పరిగణిస్తున్నారు.

ఈ సమావేశంలో మొత్తం 105 చర్చనీయాంశాలు వున్నాయి. అయితే పైన ఉదహరించిన రెండు ప్రాంతాల యుద్ధాల సంగతి వీనిలోలేదుకాని చర్చల సందర్భంలో వీని ప్రస్తావన రావడం తథ్యమని భావిస్తున్నారు.

డిసెంబరు 21 వరకు దీని సమావేశాలు జరుగుతవి. అక్టోబరు 4 న పోప్ పాల్ ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

మెహతా మృతికి మొరార్జీ సంతాపం

వారణాసి, సెప్టెంబరు 20 : గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా మృతివల్ల వ్యక్తిత్వం, సమర్థత, అనుభవం కలిగిన ఒక వ్యక్తిని దేశం కోల్పోయిందని, శ్రీ మొరార్జీ దేశాయ్ పేర్కొన్నారు.

రష్యాలో శాస్త్రి, అయూబ్ సమావేశం

సోవియట్ యూనియన్ భారత్ పాక్‌లకు సూచన

తాష్కంట్‌లో చర్చలకైరమ్మని కొసిగిన్ ఆహ్వానం

మాస్కో, సెప్టెంబర్ 20:

భారత్—పాకిస్తాన్‌ల పోరాటాన్ని పరిష్కరించుకో నేటందుకు భారత ప్రధాని శ్రీ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌లు సోవియట్ యూనియన్‌లో కల్పుకొని చర్చలు జరపడం బాగుంటుందని. రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్, ఈ రెండు దేశాల నాయకులకు వ్రాసిన 'లేఖ'లో సూచించారు

అమరమనుకుంటేను, ఆ రెండు దేశాలు అంగీకరిస్తేను యీ సమావేశంలో తాము కూడా పాల్గొంటామని రష్యా ప్రధాని ప్రతిపాదించారు. ఉభయ దేశాల నాయకుల సమావేశం కాదగు చోటును కూడా శ్రీ కొసిగిన్ సూచించారు.

ఉజ్బెక్కిస్తాన్ రాజధానిలయిన తాష్కంట్‌లో భారత పాకిస్తాన్‌ల నాయకులు సమావేశం తగాదా పరిష్కరించుకోవాలని రష్యా సూచించింది. ఈ సగాన్ని శాస్త్రి, అయూబ్‌లు యిరువురు ఇటీవలి తమ వేర్వేరు వక్తృతనలందర్భంగా సందర్భించారు. అంతే కాదు. భారత ఉప ఖండంలో ఉజ్బెక్కిస్తాన్ తాష్కంట్‌కు పురాతన సాంస్కృతిక సంబంధాలు కూడా ఉన్నాయి. ఇట్టి సన్నిహితత్వ మేగాక తాష్కంట్ భారత్‌కు దగ్గరగా కూడా ఉంది.

భారతదేశ రాష్ట్రమైన జమ్మూ కాశ్మీర్‌లకు ఉజ్బెక్కిస్తాన్ 14 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నది. భారత రష్యాల సరిహద్దుల మధ్య ఒక చిన్న ఆఫ్ఘనిస్తాన్ భూభాగపు ముక్క ఉన్నది. సాధారణంగా యీతాష్కంట్‌ను భారత్—రష్యాల మైత్రి కృషికి వెలుగు పేర్కొంటూ ఉంటారు.

రష్యా యీ రెండు దేశాల మధ్య పరిష్కారం కుదిర్చి శాంతి సాధించడానికి తమ పలుకుబడి వినియోగించుగలమని యిది వరకే రెండు పర్యాయాలు భారత్‌కు తెలియజేసింది.

సెప్టెంబర్ 4 వ తారీఖు నాడు రష్యా రెండు దేశాలకు పంపినలేఖలో పై విషయం తొలిసారి ప్రతిపాదింపబడింది.

రష్యా, భారత్—పాకిస్తాన్‌ల వైరాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి చైనా యీ వైరాన్ని తన స్వార్థానికి వినియోగించుకోకుండా చూడాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్ దురాక్రమణలో రష్యా 'కుమ్మక్కు' వున్నదనే ఆరోపణతో చైనా పరిస్థితులనుపయోగించుకోడం సోవియట్ యూనియన్‌కు యిష్టం లేదు. అందుచేతనే 'తాష్కంట్‌లోనే గాక, భారత్—పాక్ నాయకులు సమ్మిలనమై మరే ప్రదేశంలోనైనా సమావేశం ఏర్పాటు చేస్తామని కూడా శ్రీ కొసిగిన్ తమ లేఖలో విశదం చేశారని అభిజ్ఞ వర్గాలు అంటున్నారు.

రష్యా చైనాల మధ్య విమర్శ—ప్రతి విమర్శలు

గత సోమవారం సోవియట్ యూనియన్ యించుమించు బాహాటంగానే చైనానుద్దేశించి "అగ్నిలో ఆజ్యం పోయ" వద్దని, స్వార్థ ప్రయోజనాల కోసం పాక్—భారత్‌ల వైరాన్ని రగులగొలిపి ఉద్రిక్తత చేసే "ప్రకటనలు" చేసే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదనీ తీవ్ర హెచ్చరిక చేసింది.

కాని శనివారం నాడు చైనా యిదే విమర్శను త్రిప్పి కొట్టి ప్రయత్నం చేసి నేరుగానే రష్యా పేరుపెట్టి, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగాను, భారత దురాక్రమణకు తోడుగాను ఉంటున్నదని ఆరోపించింది. 'పెకింగ్ పీపిల్స్ డైలీ'లో వార్త రూపేణా యిది జరిగింది. "భారత పాక్‌ల వైరం అనే అగ్నిలో ఆజ్యం పోసేవారు ఎవరేనా ఉంటే వారు అమెరికన్ సామ్రాజ్య వాదులు. ఆ తర్వాత సోవియట్ నాయకులు" అని చైనా ఆరోపణ చేసింది.

సోవియట్ యూనియన్‌లోని భారత, పాకిస్తాన్ రాయబార కార్యాలయాలు నేడు సోవియట్ ప్రతిపాదనకు సమాధానాలు తమ తమ రాజధానుల నుండి వస్తేగాని ఎట్టివ్యాఖ్యానాలు చేయలేమని అన్నారు.

"సమితిని ఉపేక్షించడం కాదు"

పోతే రష్యా చేస్తున్న యీ కృషి అంతా సమితి ప్రయత్నాలను ఉపేక్షించడమో లేదా వాటిని కాదని వేరే యత్నం సాగించడమో కాదని, అభిజ్ఞ వర్గాలు చెపుతున్నారు. రష్యా తను పలుకుబడిని వినియోగిస్తానని లోగడ చేసిన ప్రతిపాదనకు ఇది విశదీకరణం మాత్రమే.

పైన పేర్కొన్న 'పలుకుబడి' అనేదాన్ని ఏ విధంగా కార్యరూపంలో పెట్టుతారో వివరించమంటూ భారత్ కోరిందని కూడా వారు పేర్కొన్నారు.

అన్నింటికన్నా ముఖ్యాంశమేమిటంటే తాజాగా రష్యా పంపించిన యీ ప్రతిపాదనకు ఒక సమయం సూచన చేయటం కాని, కాల పరిమితిని పేర్కొనడం కాని జరగలేదు.

—:o:—

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : భారత—పాక్‌ల వైరం చైనా చాలాదూరంవచ్చి జోక్యం చేసుకుంటున్నదని దీనివల్ల పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయని బెల్‌గ్రేడ్‌పత్రిక 'బోర్బా' వ్రాసింది.

ఇండోనేసియా పాకిస్తాన్‌కు వాలంటీర్లను పంపుతామని ప్రకటించి, తన అంతర్జాతీయ ప్రతిష్టనే పాడుచేసుకున్నదనీ,ఆఫ్రికా, ఆసియాల పునర్నిర్మాణానికి యీ యత్నం విఘాతమని గూడ ఆ పత్రిక పేర్కొనింది.

గుజరాత్ ముఖ్యమంత్రి

(1 వ పేజీ తరువాయి)

ఉన్నారని కూడా అధికారులు చెప్పారు.

ఆ ఎనిమిది మందిలో శ్రీ మెహతా, ఆయన సతీమణి, ఒక స్థానిక పత్రికారచయిత, ఒక భద్రతా అధికారి, ముగ్గురు పోలీ

కిలో బియ్యం రు. 1-75 వరకు అమ్ముతున్న పుంగనూరు తాలూకా

చౌకధాన్యం డిపోలకై కరువు వసులకై అధికుల ఆక్రందన

పుంగనూరు, ఆగస్టు 31

చిత్తూరు జిల్లా, పుంగనూరు తాలూకాలో కిలో బియ్యం (మధ్యకవి) రు. 1-30 నుండి, సుంచివియ్యం రు. 1-75 వరకు బ్లాక్ మార్కెట్ ధరకు అమ్ముతున్నారు. అయినా అధికారులు కిమ్మనకున్నారు.

పుంగనూరు తాలూకా జీవనోపాధులకు జేలాటి సౌకర్యములు లేని ప్రదేశం. ఈ జిల్లా తీవ్రక్షామమునకు గురియగుటకు మరో కారణం. ఈ ప్రాంతం మైసూరు ప్రాంతపు సరిహద్దుకు అతి సమీపంలో యుండుట. ఆహారధాన్యములు ఈ ప్రాంతములో ఎప్పుడూ కొరతగనే వుండున్నాయి. లోగడ ప్రభుత్వము వారు వేలు మూటలకు పైగా బ్లాక్ మార్కెట్టు బియ్యమును పట్టుకొట్టు పత్రికా ప్రకటనలు చేశారు. కాని అది ఏమైందీ ఎవరికీ తెలియలేదు.

మార్కెట్టులోని చిల్లర దుకాణాలకు బియ్యం సప్లయి చేసే హోల్‌సేల్ డీలర్లు ఎక్కువ ధరకు బియ్యము అమ్ముతూ డిపోలకు తక్కువకు యిస్తున్నట్టు కూడా వదంతులు ఉన్నాయి. మార్కెట్టులో బియ్యం ముతక రకం సేరు 1 కి రు.1.30పై, మోటకు మధ్య రకం రు. 1.50పై, మేలురకం రు. 1.75పై కూడా అమ్ముచున్నారు. రాగులు 1 సేరు 1 రూపాయకు. ప్రతికి ధర పెరిగి ప్రజలు కొనలేక వట్టు వస్తులతో మారుచున్నారు.

ప్రతియేటా ఆగస్టు నెలలో పైచరుకు కిడుపు తీసుకొనే రైతులకు ఈయేడు మక్కికైకు మద్దతులగట్టుగత ఏర్పడింది. కొందరు పేద రైతులు బావులక్రింద వరిపైరు సాగుచేయుటకు దున్నినారేకాని చాలాభాగం తరిజమీనులు దీర్చుకుగనే వున్నాయి. ఏదెచుపూడా ఏరుటకూ పీడ రాలేదనే చెప్పాలి, అరకొర వర్షాలతో యిప్పుడిప్పుడే రైతులు కొందరు విత్తనాలు ఎత్తుకోటున్నారు.

రైతులకు కొందరికి ఎద్దులుండే బండి లేదు, బండిలుండే ఎద్దులులేవు. విత్తనాలకు డబ్బులేదు. వేరుశెనగ మూట ఒకటికి రూ. 30 ల నుండి రూ. 33 ల వరకు కొని విత్తనాలు వేయాల్సి వచ్చింది. కాని ప్రస్తుత వర్షాభావం నాడా యిబ్బందులు పెడుతున్నది.

ఏడో రెండుపులునిండి నకాల వర్షాలయితే 12 నెలలలో 3 నెలలకు వ్యవసాయ పనులు కూలీలకు వుంటాయి. ఆ తర్వాత [illegible] కొందరు కాయకూలీకు కొందరికి [illegible] మిగిలిన 9 నెలల [illegible] కూలీలు పనులు దొరుకుకొనుటకు 10 శాతం రెండు పనులు. భారుల పనులు కంట్రాక్టర్లవద్ద జేసేవారు. ఈ పనులు కూడా భారంగా జరిగేవుకాపు.

కనుక ప్రభుత్వ అధికారులు క్రింది చర్యలు తీసుకొనాలి:

1. తాలూకా రైతాంగమును ఎద్దులు, బండ్లు, మొలకల వ్యవసాయము అవసరాలకు అప్పులు సబ్సిడీలు విరివిగయివ్వాలి.

2. కూలీలకు వెంటనే పనులు కల్పించి కాయకంగా తాలూకా కేంద్రములో కనీసం 900 మంది కూలీలకు పనులు జరిగేలాగున పట్టిన పర్యటకమును ప్రారంభించాలి.

3. కొనేవారందరికీ బియ్యం దొరికేలాగున చౌకడిపోలు ప్రారంభించాలి.

4. మైసూరు ప్రాంతమునకు చేర వేసే పీకట్ బజారు బియ్యపు వ్యాపారులనుపట్టి కఠినంగా శిక్షించాలి.

5. ధరలను తగ్గించాలి.

హైదరాబాద్ నుండి నూజివీడుకు ఆర్. టి. సి. బస్సు

హనుమాన్ జంక్షన్, ఆగస్టు 31

నూజివీడు నుండి హనుమాన్ జంక్షన్ మధ్యనలల మీదుగా మేటూరు జంక్షన్ ఆర్.టి.సి. బస్సు సర్వీసు ప్రారంభించ దలుచుకుందని తాత్కాలికంగా నూజివీడు హైదరాబాదులమధ్య తిరుగుచు బస్సుల మీదుగా కూడ ఆర్.టి.సి. వారు దీన్ని సర్వీసు ప్రారంభించ నున్నారని ఆర్. టి. సి. అధికారి పత్రికా ఎలేకరులతో మాట్లాడుచూ చెప్పారు.

మేటూరు నుండి నూజివీడు కు తిరుగు తాయి. హనుమాన్ జంక్షన్‌లో బస్సు ప్రయాణీకులు ప్రస్తుతం బస్సులు చాలక యిబ్బందిపడుచున్న దృష్ట్యా ప్రయాణీకుల సౌకర్యార్థం, ఎటువైపు ప్రయాణీకులుంటే అటువైపు బస్సులను సర్వీసుచేయుటకు అనువుగా ఒక ప్రత్యేకబస్సును ఇవ్వవలెనని అధికారులు నిర్ణయించి ఒకటి రెండు రోజులలోపుగానే బస్సు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణా డివిజన్ లోకెల్లా ముద్దుమొదటిసారిగా ఇటీవలనే హనుమాన్ జంక్షన్‌లోగల నూజివీడు రోడ్డులో టికెట్టు బుకింగ్ ఆఫీసు ప్రారంభించారు. ఈ రోజున హనుమాన్ జంక్షన్‌లోగల బస్సుదగ్గరలో కూడా ఒక బుకింగ్ ఆఫీసు ప్రారంభించారు.

అనతికాలంలోనే ఇవటగల విజయవాడ రోడ్డుమెగూనా ఒక బుకింగ్ ఆఫీసు ఏర్పాటుకు పన్నాలోచన చేస్తున్నారు.

కాని ఈ బుకింగ్ ఆఫీసుల ఏర్పాట్ల విషయంలో హైదరాబాద్ అధికారుల సహకారం వస్తుందేగాని మరిన్ని సౌకర్యములు, అవకాశాలు దొంబాయు ఆర్. టి. సి. అధికారి తెలిపారు.

ప్రస్తుతం నూజివీడు నుండి హనుమాన్ జంక్షన్ బస్సు సర్వీసును రేపుమొదలుకు పొడిగించుటకు ఆలోచనలోనే ప్రారంభంగానేవుంది.

లంబాడీలపై గోండులపై ఫారెస్టు అధికారుల దౌర్జన్యాలు

బెల్లంపల్లి, ఆగస్టు 28

పది, ఇరవై సంవత్సరాల నుండి వాస్తు (సాగు) చేస్తున్న పోరంబోకు భూములు నుండి లంబాడీలను, గోండులను దేదఖల్ చేయడానికి ఫారెస్టు శాఖ ఉద్యోగులు, అధికారులు విపరీతంగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారు.

ఆదిలాబాదుజిల్లా ఆసిఫాబాద్ రైతులపక్ష అధికారి ఆగస్టు 23 న సమావేశం సర్కిల్ రైతు ప్రతినిధుల సమావేశం శ్రీ మనాలి గంగారాంగారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఫారెస్టువారు గొండులను, లంబాడీలను బ్రహ్మాండంగా పెట్టే బాధలను ప్రతినిధులు తీవ్రంగా విమర్శించారు. ఫారెస్టు అధికారులు పోలీసులతోనూ మరికొందరు అని 10 సంవత్సరాలనుండి 20 సంవత్సరాలనుండి కాస్తుచేసుకుంటున్న భూములనుండి రైతులనుబేదఖల్ చేయుటకు బెదిరించుచున్నారు ఈ భూములు కాస్తు చేసుకుంటున్నట్లు ఆసిఫాబాద్ రికార్డులో నమోదై యున్నప్పటికీ వారు. ఫారెస్టు చేయుటంలేదు.

ప్రభుత్వం అధిక శిస్తులతో ప్రజలను నానా ఇబ్బందులపాలు గురి చేయుచుండగా, ఆకు వాడనట్టు పన్నులు వేయుట సహించరాని విషయం. ఇప్పటికే సమ్మారిలేదే రాజ్యం. ఈ ప్రాంతంలో లింగాపురం-ఉమర్ రాన్, హామిదపల్లి, కోటపల్లి గ్రామ ప్రజలను జన్నారంలో కొత్తగా తయారైన ఫారెస్టు డివిజన్‌లో వుండే అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అధిక నంత డబ్బు ఇవ్వనందున లంబాడీలను, గోండులను దెబ్బలు కొడుచున్నట్టి రిపోర్టులు యీ సమావేశంలో ప్రజల పక్షిస్తున్నవి. వీటిని బట్టి తెలుసుకోవచ్చు. ఒక విభాగం ఏలూరీగారు అన్ని ప్రాంతాల పరిస్థితి అలానే వుంది. కనుక సర్వీసులో ఏలాయో, విజయవాడలో బియ్యం లేదనే వార్తలను ప్రతిరోజూ దమపుకొనేయున్నాం. ఏకాలపు బియ్యం పంపినానని మంత్రిగారు చెపితే, అటువైపు నమ్మకం కూడా అందలేదని యిప్పుడే చెప్పినారు. పరిస్థితి ఎంత తీవ్రంగా వుందో దీనిని బట్టి తెలుసుకోవచ్చు. ఒక విభాగం ఏలూరీగారు అన్ని ప్రాంతాల పరిస్థితి అలానే వుంది. కనుక సర్వీసులో నేను ఒక మూట బియ్యం యింటికి పేపిరాలనుకుంటే లభ్యం కావడానికి ఒక వారం పట్టింది. యిక ధర విషయం వుండనే వుంది. ధర ఎంత పెట్టినా ఒక యింట యస్. సి. కి కూడా బియ్యం దొరకడానికి ఒక వారం పట్టిందంటే యిక సామాన్య ప్రజల పరిస్థితి ఎలా వుంటుందో వూహించుకోవచ్చు.

నేనొక పర్యాయం రైలులో ప్రయాణం చేస్తుండగా కొందరు కానిస్టేబుళ్లతో జరుగుచున్న చర్చలనుగురించి వాళ్ళాడిస్తున్నారు. ఈ సర్వీసు పర్యవసానం అని, వారికి జీతభత్తెం కొరకు మాత్రమే ఈ సర్వీసు జరుపుకుంటున్నారని అనుకుంటున్నారు. ఈ మాటలు కూడా చిత్కారం క్రింద పక్షాలు వారికి తెలియకపోవు. కాని ఆసిఫ్ పరిస్థితి ఎంత విషమంగావుందో వారి మాటలు సూచిస్తున్నవి.

వాస్తుల విభజనపై రాజమండ్రి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

ఎన్నికల తేదీ నిలుపుదలకై రిట్ ప్రయత్నాలు?

రాజమండ్రి, ఆగస్టు 28

రాజమండ్రి మునిసిపల్ వాస్తుల విభజనపై ప్రజల్లో అసంతృప్తి దాగా వుంది. దీని కారణంగా మునిసిపల్ ఎన్నికల తేదీల నిలుపుదలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తున్నది.

రాజమండ్రి మునిసిపాలిటీకి గతంలో 27 వార్డులు జనరల్ రిజర్వుకు, శ్రీ స్థానాలు కలిసి మొత్తం 37 సీట్లు వుండేవి.

ఇటీవలకూ తెలిసిన సమాచారాన్ని బట్టి కొత్త మునిసిపల్ ఎన్నికలకుగాను పట్టణాన్ని 28 వార్డులుగా విభజించి అన్ని కలిసి 36 సీట్లుగా చూపారు. గతంలో 6 శ్రీ స్థానాలకు ప్రస్తుతం 3 సీటు మాత్రమే వుంచారు.

ఈ కొత్త వార్డుల విభజనను, మాజీ మునిసిపల్ చైర్మన్, సిరోక మాజీ కౌన్సిలర్ కౌన్సిలర్, కార్యవర్గంలో కమిటీకి వేశారు.

విభజితమేమంటే పై వార్డుల విభజనవలనగాని, రిజర్వు, శ్రీస్థానాల కేటాయింపువలనగాని, ప్రజాభిప్రాయం, తెలుపుకొనుటకుగాని ఆక్షేపణలను తెలుపుకొనుటకుగాని సావకాశం యివ్వకుండా నిరంజంగా చేసివేశారు.

(దీనిపై పౌరక ప్రముఖులు, కమ్యూనిస్టులు నన్ను పై వారుల విభజన ఆక్షేపణలని రాజమండ్రి మునిసిపల్ ఎన్నికలను ప్రకటించిన తేదీ ప్రకారం ఆపుచేయాలని కోరుచూ ప్రభుత్వానికి తెలియాలనా యిబ్బంది విషయం గవర్నరుగారి పాలనలకు విదితమే.)

పై వార్డుల విభజనద్వారా కాంగ్రెసేతరులను మన్నే ఓటర్లను చీల్చి కొన్ని వార్డులలోని ఓటర్లను ఇతర వార్డులలో కలిపి కేవలం కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లను మెజారిటీగా నెలకొడానికే పథకం వుపయోగపడినట్లు పట్టణ ప్రజాతంత్రవాదులంతా ఈ విభజనలోని దురుద్దేశాన్ని తీవ్రంగా విరసిస్తున్నారు.

ప్రస్తుతం జరగబోయే మునిసిపల్ ఎన్నికల కార్యక్రమ మిది.

ఎన్నికల నోటీసు 31-3-65; నామినేషన్ పత్రాల స్వీకరణ సెప్టెంబరు 4-6-7 తేదీలు

స్క్రూటినీ	8
నామినేషనల ఉపసంహరణ	10
విరమ నామినేషన్ ప్రకటన	11
అవిద్యుత్తుండే విరమ నామినేషన్ల ప్రకటన	13
పోలింగ్ తేదీ	28
ఓట్ల లెక్కింపు	29

ఎన్నికల తేదీల నిలుపుకలను రిట్ పేటిషనుకి కూడా కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. (వి. వి)

రాజమండ్రి సిగరెట్ వర్కర్స్ యూనియన్

రాజమండ్రి, ఆగస్టు 28

రాజమండ్రి సిగరెట్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం 22 వ తేదీన ప్రారంభమై అధ్యక్షస్థానము అధ్యక్షతను జరిగింది.

నూతన సంవత్సరానికి శ్రీ కనకిరెడ్డి అధ్యక్షస్థానము అధ్యక్షులుగా, శ్రీ నక్కిన సూర్యారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ పొన్నగంటి వీరరాజు, కార్యదర్శిగా వారాని వెంకటరమణ సహాయ కార్యదర్శిగా సిద్దనాతి సోమరాజు కోశాధికారిగా, శ్రీయుతులు ఇప్పటి పాపారావు, ఇళ్ళ సూర్యారావు, షేక్ మదీనా, జమ్ము మీరాలం, కొప్పు రామారావు సభ్యులుగా, శ్రీ సూర్యారావు అధ్యక్షతన ఎన్నికైనారు.

సభ్యులను పనికి దుసుం రు. 1-50 గా వుంచాలని, ఏ కార్మికుడైనా పరుగు దినపుడు ఒక్కొక్కపుడు రు. 0-50 చు విధాలం ఇవ్వాలని నిర్ణయించుకొన్నారు. (వి. వి.)

కరువు ప్రాంతంగా చీపురుపల్లి తాలూకా

మంత్రి శ్రీ అప్పారావుగారికి తాలూకా రైతు, యువజన సంఘాల మెమోరాండం

చీపురుపల్లి, ఆగస్టు 31

శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి, ఆహార ధాన్యాల ఎగుమతులను ఆపాలని మంత్రి శ్రీ అప్పారావుగారికి తాలూకా రైతు సంఘం, తాలూకా యువజన సంఘం మరికొందరు పంచాయతీల అధ్యక్షులుకలిసి, ఒక మెమొరాండం సమర్పించారు.

మన్య సీమలు, సాంస్కృతిక శాఖల మంత్రి శ్రీ యు. ఆర్. అప్పారావుగారు శ్రీకాకుళంజిల్లా చీపురుపల్లి తాలూకా కరువు పరిస్థితిని తెలుసుకునుటకు 25 న తాలూకాలో పర్యటన జరిపినారు.

ఆనందపర్యంలో ఆలజింగ్రామానికి మంత్రి పచ్చినపుడు ఆదమ, తాలూకా రైతుసంఘం తరపున,తాలూకా యువజన సంఘం తరపున మరికొన్ని గ్రామ పంచాయతీల అధ్యక్షుల తరపున ఒక మెమొరాండమ యివ్వబడింది.

అందులో యిలా వుంది.

1. చీపురుపల్లి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి.

2. పంటలు నష్టపోయిన ప్రాంతాలలో మెట్టు పల్లములపై కూడా వెంటనే లెక్కించి నష్టపరిహారం యివ్వాలి.

3. మైనరు యిరిగేషనుపని, రహదారులు మొదలగు శ్రమదానాలకు పనులు చేపట్టుట ద్వారా కార్మికులకు పూర్తి వసతి కల్పించాలి.

4. 500 జనాభా కల్గిన ప్రతి గ్రామంలోనూ రేషన్ డిపోలు నెలకొల్పాలి.

5. ధరలను అదుపులో పెట్టి నిత్య జీవితావసర వస్తువులను రేషన్ డిపోల ద్వారా సరఫరా చేయాలి.

6. ఆసలే నిల్వలు తగ్గిపోయి పుర, శ్రీకాకుళం తిలగుండి విశాఖ జిల్లాకు ఆహార ధాన్యాల రవాణాను బంద్ చేయాలి.

ఇవే విధముగా చీపురుపల్లి సమితి తరపున కూడా ఒక మెమొరాండమును సమర్పించారు. మంత్రి చీపురుపల్లినుండి శ్రీకాకుళం పోయేలోపలపొడుగునా ప్రజలు ఆపి తమ గ్రామాల కరువు పరిస్థితులను వివరించారు. (వి. వి.)

కర్నూలు జిల్లాలో అమితంగా పెరిగిన ఎరువుల ధరలు

ప్రొక్యూరుమెంటునాటి ఉత్పాహంఎరువులసప్లైలో అధికారులు చూపనందులకు రైతుల విమర్శ

వీరాపెడ్డిపల్లి, ఆగస్టు 31

కర్నూలుజిల్లా, ఆళ్ళగడ్డ, నంద్యాల, కోయిలకుంట్ల తాలూకాలలో ఎరువులధరలు దారా పెరిగాయి. అధికారులు ప్రొక్యూర్ మెంటులో చూపిన ఉత్సాహంలో ఎరువుల సప్లయి లో కనబరచలేదు. దీనిని రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఆసూ ఎరువులు జూన్, జూలై, ఆగస్టు నెలలలో ఏవే ధరలలో వున్నవి ఈ క్రింద యిస్తున్నాం తెలుపుతుంది.

యూరియా రు 27; రు 31; రు 15; అమ్మోనియా సల్ఫేట్ రు 34; రు 37; రు 41. సూపర్ రు 43; రు 44; రు 52; పల్టేట్ రు 51; రు 65; రు 78

వీరేకాకుండా వాపారస్తులు, రైతుల్ని కలుపు యిష్టమనట్లు దోచుకుంటున్నారు అట్టి వ్యవస్థగాని. అధికారులుగాని వారి మీద దయచూపక్రమ ధర్మాలు తీసుకొనక పోవటం వలన ప్రాంతపు రైతులు తీవ్రాసంతృప్తిని కల్గిస్తున్నది. ఎందుకంటే ప్రొక్యూరుమెంటు కరువు. మిర్చిలను, వ్యాపారస్తులను ప్రభుత్వాధికారులు పెంట తీసుకువచ్చి 25 రూపాయలకే కొన్ని మేల బస్తాల ధాన్యాన్ని వ్యాపారస్తుల కిప్పించారు. మరి ఈరోజు వ్యాపారస్తులు నుండి సక్రమమైన లాభాలలో రైతులకు ఎరువులను యిప్పించటానికి మెమొరు కృషి చేయుట లేదో. నా దృష్టిలో గ్రహింపబడుచున్నారు. అసలులేని కాంగ్రెసును, కాంగ్రెసు మంత్రివర్యాలు సమస్యమూన్న ఆశేష రైతాంగం తరపున దాని నిదానాలను తీవ్రంగా దుష్ప్రచారము చున్నారు. ఇది రైతులు చెందుతున్న చైతన్యానికి నిదర్శనం

అన్నట్టు నందాల, కోయిలకుంట్ల, తాలూకాలలో 75 వేల ఎకరాలలో, యిప్పుడు 30 వేల ఎకరాలలో మాత్రం నాట్లు పూర్తయినాయి. ఇంకా 45 వేల ఎకరాలలో నాట్లు వేయవలసి వుంటుంగా, రహదారుల ఎదుట రకరకు విపరీతంగా పెరిగి, రైతులు తీవ్రాసంతోషము గురౌతున్నారు. పేద, మధ్య తరగతి రైతులు వారా నుండి అసలు బూ సంవత్సరం నాట్లు వేసుకుంటారో, లేక దూమ్ము తీసుకు పెట్టుబడులతో చెప్పుట కష్టం.

నర్సాపురం సబ్ డివిజన్ ఆహార కమిటీ సమావేశం

నర్సాపురం, ఆగస్టు 28

నర్సాపురం సబ్‌కలెక్టరు కార్యాలయంలో నర్సాపురం సబ్‌డివిజన్, పీలేరు, నర్సాపురం తాలూకాల ఆహారకమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా అధికారులూ హాజరయ్యారు.

మైదాపిండి సరఫరా ప్రభుత్వం అజమాయిషీక్రింద కాక స్వేచ్ఛగా హోల్‌సేల్ డీలర్ల ద్వారా అమ్మివేయాలని, కార్డులద్వారా పంపిణీ సమయంలో యిచ్చిన కోటాలలో 1/4 వంతు మిగిలిపోతున్నది కనుక ఆ మేరకు తగ్గవలసి యున్నదని కోటాలలో తగ్గించాలనీ, విద్యుచ్ఛక్తి విషయంలో తమ దృష్టికివచ్చిన కేసుల విషయంలో చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఈ ఆహార కమిటీలో అనధికారుల పేరిట దూస్యాములను, ప్రజలను సంబంధం లేనివారిని కొందరిని తీసుకొన్నారు. అలా తీసుకున్న వారితో సంబంధం సమావేశము సరిపోలేదు కాలేదు.

ఈ విషయమై పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. పి. గోపాలరాజు ఒక ప్రకటనలో ఆహార సమస్య చాలా ముఖ్యమైనది కనుక ఇట్టి సమస్యకు సంబంధించిన కమిటీలలో ఎవరి లాభకీయ పార్టీలు సంస్థలను సంబంధించిన అధ్యక్షులను తీసుకొనుటవల్ల సమస్యా పరిష్కారమునకు ఆటంకమయ్యే మైన దౌర్భాగ్యకరమైన సూచనలు సలహాలు వస్తాయనీ గనుక ఈ కమిటీని అంతంగా పునర్నిర్మించాలని కోరారు.

నూజివీడు ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్సు సంఘం

నూజివీడు, ఆగస్టు 29

నూజివీడులో పద్మదాల సుబ్బయ్యగారి భవనములో ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్సు వర్కర్సభ్య సమావేశం ఇటీవల జరిగింది. దీనికి కేంద్ర సంఘాధ్యక్షులు శ్రీ వి. దురా రావుకార్యదర్శి శ్రీ కె. సాల్మన్ గారు కోశాధ్యక్షులు కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షు ఉపాధ్యక్షులు, శ్రీ ఎమ్. రోజారావు. శ్రీ వి. వి. వలవతిరావు కార్యదర్శి సహాయ కార్యదర్శులు శ్రీ రామమోహనరావుగారు శ్రీ వి. సి. కోటయ్య కోశాధికారి శ్రీ ఎమ్. రామచంద్రరావు, శ్రీ యుతులు ఎమ్. కోటేశ్వర చలపతిరావు ఎమ్. అప్పారావు కె. రాజు ప్రభాకరరావు వి. వెంకట్రావు గార్లు కార్యకర్తల సభ్యులు.

పనివారిపై మాచర్ల సిమెంట్ ఫ్యాక్టరీ యజమానుల కక్ష

కార్మికశాఖ సూచనా నిర్లిప్తంగా వున్నందున తీవ్రచర్యలకు వర్కర్సు యూనియన్ యోచన

మాచర్ల, ఆగస్టు 31

గుంటూరుజిల్లా మాచర్ల రామకృష్ణా సిమెంటుఫ్యాక్టరీ యజమానులు యూనియన్ నలకలను లెక్కించకుండా పనివారిపై ఆక్రమంగా తీసుకొంటున్న నిర్బంధాలు, తొలగింపులు, కార్యక్రమాలను తీవ్ర చర్యలకు యోచింప జేస్తున్నాయి. పైగా తగాంటి చర్యలపట్ల కార్మికశాఖ అధికారులు నిర్లిప్తంగా ఉంటున్నారు.

ఈ సమస్యపై యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. అప్పిరెడ్డిగారిలా ప్రకటిస్తున్నారు.

"మాచర్ల రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీని 1958 మాచర్లలో స్థాపించారు. రోజుకు 1000 టన్నుల సిమెంటును ఉత్పత్తి చేయాలనే ఉద్దేశముతో కంపెనీ పనిచేసే ఇప్పటి పని చేయు కార్మికులకు ఉద్యోగములు వ్యవస్థలు చేయు విషయములోను తక్కువ జీతాలిస్తూ, ఇంచుమించుగా, సర్వీసులు కార్మికులను వెళ్ళగొట్టుట, కొత్తవారిని తెచ్చి పనులలో ఎక్కువకాలము పెట్టుకొనుట సర్వసాధారణమైపోయింది. మంచి పనివారికి జీతాలు తక్కువగా యిస్తున్నారు. పై కారణాలన్నింటి దృష్ట్యా కార్మికులకు అనేక సూచనలు కోరుచు ఎక్కువ, సమ్మెనోటీసులిచ్చుటకుపనుచున్నది. ఫ్యాక్టరీ స్థాపించి 9 ఏండ్లు అయినప్పటికి ఆంతరవరకు కార్మికులకు దోపనులేదు. పండగ మంచి పన్నెండు కాలేదు. పేడబోర్డుపేరేనాలు యిచ్చుటలేదు 1961 నుండి పై విషయాలపై ప్రభుత్వానికి కార్మికశాఖకు అనేక మెమొరాండములు పెట్టుకొనడినవి, ప్రభుత్వం నత్తనడకల సమస్యలు కాలక్షేపము జరుపుచున్నదే గాని సరిపర్చారు ప్రయత్నము చేయుటలేదు.

ప్రభుత్వము ఈ అలసుమాచరించి పేనేజిమెంటువారు యూనియన్‌ను నామమాత్రం లేకుండా చేయు ఉద్దేశముతో యూనియన్ కార్యకర్తలను అక్రమంగా డిస్మిస్ లు చేయుచున్నారు. సంవత్సరాల గడిచిన కోర్టులలో కేసులు విచారణకు వచ్చుటలేదు. ఈమధ్య నాలుగు మాసములలోనే 8 మంది డిస్మిస్ చేసారు. కార్మికులకు కార్మికులైతే లెక్కలేదు.

ఫ్యాక్టరీ యాజమాన్యం యూనియన్ కార్యదర్శి ఎం. అప్పిరెడ్డిగారిలా ప్రకటిస్తున్నారు.

"మాచర్ల రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీని 1958 మాచర్లలో స్థాపించారు. రోజుకు 1000 టన్నుల సిమెంటును ఉత్పత్తి చేయాలనే ఉద్దేశముతో కంపెనీ పనిచేసే ఇప్పటి పని చేయు కార్మికులకు ఉద్యోగములు వ్యవస్థలు చేయు విషయములోను తక్కువ జీతాలేను. ఇంచుమించుగా, సర్వీసులు కార్మికులను వెళ్ళగొట్టుట, కొత్తవారిని తెచ్చి పనులలో ఎక్కువకాలము పెట్టుకొనుట సర్వసాధారణమైపోయింది,

రేడియో

గురువారం, సెప్టెంబరు 2
శక 1887 ★ భాద్రపద 11

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం 6-30 సుప్రభాతం - ప్రసార విశేషాలు 6-40 అం.వా: 6-45 భక్తిరంజని-పంచ్రదాయ కీర్తనలు: 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె.వా: 7-15 ప్రాంతీయ; 7-30 సంగీత శిక్షణ; 7-45 టి. ఆర్. సుబ్రహ్మణ్యం; 8-0 అం.వా: 8-15 హి.వా: 8-30 హైద్. రామచంద్రశాస్త్రి - వేణువు; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం 11-45 మా॥ పాఠశాలలకు; 12-05 లలిత సంగీతం; 12-15 వార్తలు - వ్యాఖ్యలు; 12-30 కార్మికులకు - హై. రిలే; 1-00 వేణువు; 1-30 వాద్య సంగీతం; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం 5-30 స్థానిక ప్రసారములు; 5-35 గ్రామలక్ష్మి: 6-00 హై. రిలే. 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం; 6-30 హై. రిలే; 7-00 తె. వా: 7-15 హై.రిలే; 7-30 తరుణంగ - రూపకం; 7-45 చిత్రతరంగిణి; 8-00 వాద్య బృందం; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-45 విరామ సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లము; 9-25 విరామ సంగీతం; 9-30 హి. రిలే; 10-00 'మార్కండేయ చరిత్ర'; 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన.

ప్రసార సమాప్తి. జన గణ మన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం - కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని. వి. రిలే; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా: 7-15 వి. రిలే; 7-30 వి. చెల్లెప్పు; 7-45 సంగీత శిక్షణ; 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 వి. వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 వి. రిలే; 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికులకు - రేడియో గోష్ఠి; 1-00 స్త్రీలకు - ఇద్దరు; 1-30 చిత్రపట్ సే; 1-50 తె. వా. 2-00 మరాఠీ సంగీత్; 2-10 తె. వా: 2-20 నిస్సార్ హుస్సేన్ ఖాన్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రసారములు; 5-35 గ్రామలక్ష్మి: 6-00 హై. రిలే. 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం; 6-30 హై. రిలే; 7-00 తె. వా: 7-15 హై.రిలే; 7-30 వాద్య సంగీతం - రూపకం; 7-45 చిత్రతరంగిణి; 8-00 వాద్య బృందం; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-45 విరామ సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లము; 9-25 విరామ సంగీతం; 9-30 హి. రిలే; 10-00 'మార్కండేయ చరిత్ర'; 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన.

ప్రసార సమాప్తి. జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప
385.5 మీ (1130 కిలోసై.)

విశాఖపట్నం
422.6 మీ (980 కిలోసై.)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై.)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె; 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.
6-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.

420.2 మీ (7140 కిలోసై.
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వలె; 12-05 ప్రసార సమాప్తి.

12-30 హై. ఎ. వలె; 1-00 వి. చెల్లెప్పు; 1-30 హై. ఎ. వలె; 2-10 వి. చెల్లెప్పు; 2-30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా: 7-15 హై. ఎ. వలె; 8-30 వేణువు; 9-00 హై. ఎ. వలె; 9-15 అంగం; 9-3 హై. ఎ. వలె; 10-00 వేణువు; 10-30 హై. ఎ. వలె; 10-30 వాతావరణ సూచన.

ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ 1420 కిలోసై.)

ఉదయం: 6-30 మంగళ గానం; 6-40 అం. వా: 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 వయోలిన్; 8-00 అం. వా: 8-10 ప్రసార సమాప్తి.

(211.3 మీ 1420 కిలోసై.)

మధ్యాహ్నం: 12-30 పాఠశాలలకు; 1-00 స్త్రీల కార్యక్రమం; 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 మధురగీతం; 2-10 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
5-30నుండి6-35వరకుమాత్రమే 0.03 మీ.పై గూడా.)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా: 6-05 మ. ఎ. వలె; 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు; కార్యక్రమ వివరణ; 6-35 వయోలిన్; 7-0 తె.వా: 7-15 వాద్యసంగీతం; 7-30 గీతమాలిక; 8-00 ఆంగ్ల ప్రసంగం; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-45 విరామ సంగీతం; 8-50 ఈరోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లం; 9-30 'అనిసీజ్' రూపకం తెలుగు; 10-0 సంగీతామృతం; 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, సమాప్తి.జన గణ మన.

గోదావరి తీరప్రాంతపు రైతులు నదీపాత భూములపై హక్కు కోల్పోయేస్థితి:

రెమిషన్ రూల్సులోని సాంకేతికమైనఇబ్బంది కారణంగా తీరభూముల రైతులపై హెచ్చు బకాయిలు లేర్పడిన విచిత్ర స్థితి ఫలితం

అమలాపురం, ఆగస్టు 27

సాంకేతిక కారణాలవల, రూల్సులోని లోపాలవల్ల చాల సంవత్సరాల క్రిస్తులు సెస్సులు 'బకాయిగా తేలి' గోదావరి తీరంలోని నదీ పాతం భూములపై రైతులు హక్కు కోల్పోయే స్థితి ఏర్పడింది.

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా రైతులనుండి కార్యదర్శి శ్రీ చింతల్ల కృష్ణమూర్తిగారి విషయమై ప్రకటిస్తున్నారు.

"తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురం తాలూకాలో నదీపాతం భూములుకలిగి లాండు రెవిన్యూ బాకీ వున్న రైతాంగానికి గ్రామాధికారులు, తాలూకా తహసిల్దారు సంతకములతో బాకీలువెళ్లి వసూలే మీ భూములపై గల హక్కులు కోల్పోతారని రిజిస్టర్డు నోటీసులు యిస్తున్నారు. నదీపాతం భూములు కలిగిన లంక రైతాంగం గత అనేక సంవత్సరాల నుండి వారి సమస్యలద్వారాను. వ్యక్తులుగాను నదీ గర్భంలో కలిసిపోయిన రైతాంగ భూములకు యాం 13 రు. 1-00 మాత్రమే నామమాత్రపు భూమి శిస్తు వసూలు చేయాలని ఆందోళన చేస్తున్నారు. శ్రీ రిత్రేసుడు శ్రీ కళామెక్కటూరుగారు యీ సమస్య పట్ల సానుభూతి పూర్వక వైఖరి అవలంబించి నప్పటికి శేష రైతాంగపు కోర్కె శాసన రూపం ధరించలేదు. శాసన సభలోగాక కొంత మంది రైతాంగపు కోర్కెను ప్రతిధ్వనింప చేసినప్పటికి చెవిటివానిముందు శంఖం పూపినట్లు ప్రయోజనంలేకపోయింది.

గతంలో అమోదించబడిన అధిక శిస్తులు వలితంగా నదీగర్భంలో కలిసిపోయిన ఈ భూములకు కూడా 75% అసలుపు శిస్తు విధింపబడింది. లోగడ ఈ భూములకు మొత్తం శిస్తులో సగంమాత్రం రెమిషను యిస్తూ మొత్తం శిస్తుపైన నెస్సులు. మిగిలిన శిస్తు డిమాండు చేసేవారు. ఇట్టి రెమిషను యిచ్చే భూములు ఎయిన అధిక శిస్తువిధ్లునుండి మినహాయించడంతోపాటు కోతనియమ. ప్రస్తుతం ఈ భూములకు 75% శిస్తురెమిషను యిస్తూ మొత్తం శిస్తుపైన నెస్సులు-మిగిలిన శిస్తు డిమాండుచేయుటవలన మరింత హెచ్చు డిమాండు అవుతోంది. అది ఎలాగంటే అంటే ఒక యజమాని వున్నప్పుడు తన ఎనివారికి నెలకు రు 5 పెంచి. చికాకుగా వున్నప్పుడు నెలకు రు 10 దా తగ్గించిన చిరిపి చేష్టలూ వుంది. వీటి అన్నిటి వలితంగా గత 10, 12 సంవత్సరాలుగా వస్తు లు చెల్లించలేని స్థితిలో రైతాంగం వుండిపోయింది.

ఈ నదీపాతం భూములు ఇచ్చేరెమిషన్ పత్రంలోకూడా రైతాంగానికి అన్యాయం జరుగుతోంది. నదీగర్భంలో కలిసిన వీటిలో వున్న దానికి మాత్రమే రెమిషను యిస్తూ నదీపాతమై పేర్కొనబడుతున్నవి కలిగిన రైతాంగం తగు సహకారం చేయుట ద్వారా ఉద్యమాదిగ స్థితిలో వున్న నదీపాతం భూములు గల రైతాంగముకు అండగా వుండి తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అంబెగ్రామ సర్పంచ్ అఘాయిత్యం

నిజామాబాద్, ఆగస్టు 28

నిజామాబాదు జిల్లా బోధన్ తాలూకా అంబెగ్రామ సర్పంచ్ శానం పీన్న, అనే అతడు అంబె గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు కమిటీలో తీర్మానించి మిరట్టులో వ్రాశాడు. కంట్రాక్టుకూడా బోర్డు తేయ్యాలని జిల్లా పరిషత్‌కు ప్రతిపాదన పంపారు. ఎరిషత్తు అమోదించి 90 వేలు మంజూరుచేశారు. ఎచిత్రం యేమంటే ఈ మొత్తంలో 25 వేలు సర్పంచు అడ్వాన్సుగా పొందారు. సందాయతీబోర్డు పేరుతో చెక్కు ఇవ్వవలసి వుండగా వ్యక్తి పేరుతో చెక్కు ఇచ్చినందువల్ల అడబ్బు అతని జేబులోకి వెళ్ళింది. ఈ విషయం తెలియగానే బోధన్ డివిజనల్ పంచాయతి ఆఫీసరు శ్రీ పాండు గారు ఆ గ్రామానికి వెళ్ళి కాలు తనిఖీ చేయగా ఇందులో కనవ వ్యవహారమంతా జరుగుటవలినదని తెలుస్తున్నది. సర్పంచ్‌మీద చర్య తీసుకోవలసి వుంటుందని పంచాయితీ ఆఫీసరుపై అధికారులకు రిపోర్టు పంపారు

ఇది ఇలా వుండగా ఈ సర్పంచ్‌మీద అవిశ్వాస తీర్మానం రాగా ఆగస్టు 8 వ తేదీన ఓటింగు తీసుకోవటానికి లోకల్ బోర్డు డిప్యూటీ కలెక్టరు తహశీల్దారు యశస్విని సమావేశ సమితి ప్రతినిధులు పోలీసు సిబ్బందితోపాటు ఆ గ్రామానికి వెళ్ళారు. ఓటింగులో పాల్గొనేందుకు అధికారులు వచ్చిన మెజార్టీ సభ్యులను అమాంతంగా సర్పంచు ముఠావాళ్లు ఎక్కుకుపోయారు. ఈ ఘటనలు చూస్తున్న అధికారులు ఏమీ చేయలేక పోయారు అధికారుల సమక్షంలో సభ్యులను ఎక్కుకుపోవటంపై ప్రతి పౌరుడు ముక్కుమీద వేలు వేసుకొని ఇదెక్కడ ప్రజాస్వామ్యమని అనుకుంటున్నారు. ఈ సర్పంచ్ అఘాయిత్యాన్ని పొందిన పైకము ఈ తతంగానికి ఉపయోగించినట్లు చెప్పుకుంటున్నారు. ఈ ఘటనలపై అధికారులు ఎలాగ జరిపిలి తీ వచ్చారు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

చిత్తూరుజిల్లా కాళహస్తిలో పురపాలక సంఘమునే నిర్వహించుచే "పి. వి. రామచంద్రరావు మునిసిపల్ చైర్మన్"కు రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ అడూరి బలరామరెడ్డి గారు ఆగస్టు 25 న ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభకు స్థానిక మునిసిపల్ చైర్మన్ శ్రీ మాధవ రావుగారు అధ్యక్షత వహించారు. (వి. వి.)

ఆలమూరు దుర్ఘటనపై విచారణకు డిమాండ్

రామచంద్రపురం, ఆగస్టు 27

గౌతమీ నదిపై ఆలమూరువద్ద నిర్మితమవుతున్న కాగి 21వ తేదీన కార్మికులు చనిపోయినందుకు తీవ్రమయిన విచారం వెలిబుచ్చుతూ, యీ సంఘటనపై న్యాయ విచారణ జరపాలని, చనిపోయినవారి కుటుంబాలకు, దెబ్బలు తగిలినవారికి నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర నాడ డివిజన్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం 22 వ. తేదీన శ్రీ డి. నరసింహారావుగారి అధ్యక్షతను రామచంద్రపురంలో జరిగినది. సమావేశములో డివిజన్ యూనియన్ కార్యదర్శి శ్రీ చిలకపల్లిక్రిష్ణయ్య శ్రీ గారు డివిజనల్ ఇంజనీయరుతో జరిపిన సంప్రతింపులు గూర్చి వివరించారు.

తర్వాత డివిజన్ మహాసభ ఏర్పాట్లపై నిర్ణయాలు చేయబడినవి.

రాజమండ్రి కళాశాలలో షిఫ్టులు

రాజమండ్రి, ఆగస్టు 28

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలో 45 వ తేదీనుండి రెండు షిఫ్టులపద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ షిఫ్టుపద్ధతి ననుసరించి ఉదయం 7 గంటల నుండి 6 గంటలదాకా, మధ్యాహ్నం మరోభాగం నడుపబడుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో షిఫ్టు పద్ధతి ప్రథమంగా ప్రవేశపెట్టిన కళాశాల ఇదే. ఈ రెండవ షిఫ్టు పద్ధతివల్ల 300 మంది విద్యార్థులు అదనంగా చేర్చుకోబడ్డారు. ప్రస్తుతం 1800 మంది విద్యార్థులున్నారు. పై సంవత్సరానికి ఈ సంఖ్య 2000 మందికి పెరగవచ్చు. (వి. వి.)

సిరిసిల్ల చేనేత నాయకుల పట్టుసబిసెక్రటరీ అక్రమం

సిరిసిల్ల, ఆగస్టు 24

చేనేత సిల్లివానిని ఒక రొక్క కొరడాతో కొట్టిన సందర్భమున ఆగస్టు 24 న లాల్ బహదూర్ చేనేత కార్మికసంఘ అధ్యక్షులు కామ్యూనిస్టు కమిటీ సభ్యులు అయిన శ్రీ ఆదెపు పెంటయ్య ఐ. ఎన్. టి. యు సి. కార్యదర్శి శ్రీ లక్ష్మీనారాయణ, చేనేత కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ గంగారాం గారలు పోలీసుస్టేషనుకు వెళ్ళి వివరించుచుండగా వారి పట్ల సబిసెక్రటరీ అతి దురుసుగాను, అసభ్యంగాను మాట్లాడాడు. "గెటవుట్ 'నాన్సెన్స్' అంటూ సబిసెక్రటరీ అహంభావంగా వ్యవహరించాడు.

రోడ్డు తగినవర్య తీసుకో నందులకు పై నాయకులు తమ నిరసనను ప్రకటించారు.

ఇల్లెందు తాలూకాలో వ్యవసాయ కార్మికుల కూలి పెరుగుదల

వందితావురం, ఆగస్టు 27

ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకాలో, సంఘటిత పడిన వ్యవసాయ కార్మికులు, తమ కూలిని పెంచుకొన గలిగారు. రైతులు కూడ వారి కోర్కెల సామంజస్యాన్ని గుర్తించారు.

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకాలో, వందితావురం, లింగాల గోపిందాల, పొన్నెకల్లు గ్రామాలలోవందల వ్యవసాయకార్మికులుజూన్ నెలలో వ్యవసాయ కార్మికసంఘమును ఏర్పరుచుకున్నారు. వ్యవసాయకార్మికులు తమ సంఘంలో చేరటం యిదే ప్రథమం. వారు ఎంతో ఉత్సాహంగా సంఘ లోచేరి తమ సంఘపు శక్తిని పెంచుకున్నారు

అంతేగాదు. ఈ పై గ్రామాలలో నాటు కూలి 6 నుండుకు కావాలని, జీవన వ్యయం పెరిగిన దృష్ట్యా ఈ కూలిని పెంచుమని రైతులను అడిగారు. కొత్తరింగాల గూడెం, దాల గ్రామములతోని రైతాంగం సానుభూతిగా అమోదించి. 6 నుండుకు యివ్వటానికి అంగీకరించారు. పొన్నెకల్లులో పాక్షిక జమాన్ని పొందారు. వీరు ఆనందంగా ఎకరాకు రూపాయి కూలిని పెంచుకోగలిగారు.

పడికపురంలో పెద్ద రైతులు యివ్వని వినాకరించారు. చిన్నరైతాంగం సామూహికగా అమోదించి యిచ్చారు మొదటికేసే యివ్వం అని అన్న పెద్దరైతులవద్దనుండి రాబట్టుకోవటానికి సమ్మె చేయక తప్పలేదు. ఆ గడ్డు 10 నుండి లేక కూలీలు నాటుకు పోకుండా సమ్మె చేశారు.

ఈసమ్మెను చూచిన పెదరైతులు వెంటనే 6 కుడలకూలి యివ్వటానికి అంగీకరించారు.

వందితావురంలో ఈ విధంగా సమ్మె జరగటం దరితలోనే ప్రథమం. దీనివల్ల కార్మికులు ధామరస్యంగా తమ బ్యాకతను దాటి చూపించారు. ఐక్యత వున్నవారు, సంఘాన్ని బలపర్చుకున్నవారు సాధించగలిగటం ఏమి వుందన్న మనో నిస్పృహాన్ని. ధైర్యాన్ని కార్మికులు పొందారు.

ఈక్పుగలు గ్రామ యువజన సంఘ కమిటీ

విజయవాడ, ఆగస్టు 28

కృష్ణాజిల్లా ఈక్పుగలు గ్రామయువజన సంఘ సమావేశం శ్రీ దారిశెట్టినరసింహారావు అధ్యక్షతను నిన్న జరిగింది.

సమావేశానికి కృష్ణా జిల్లా యువజనసంఘ కార్యదర్శి శ్రీ కొల్లు నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యము శ్రీ క్రిపర్తి సూర్యారావు, సహాయ కార్యదర్శి శ్రీ నాగు డివిజనల్ ఇంజనీయరుతో జరిపిన సంప్రతింపులు గూర్చి వివరించారు.

తర్వాత డివిజన్ మహాసభ ఏర్పాట్లపై నిర్ణయాలు చేయబడినవి.

ఘనపురం బ్లాకులో రామలముందర్రెడ్డి కొత్త ఎత్తుగడలు

ఘనపురం, ఆగస్టు 23

సరంగల్ జిల్లా ఘనపురంవ్రాసిన కమూనిస్టుపారి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అజాత హుసూరు యిలా ప్రకటిస్తున్నారు.

ఘనపురంబ్లాకు ధర్మసాగరం దాని చుట్టుపట్ల గ్రామాల ప్రజలపై, రావుల ముకుందరెడ్డి నాయకత్వాన గత పది సంవత్సరాలుగా సాగుతున్న దౌర్జన్యకాండ నేడు కొత్తరూపం దరిస్తోంది.

ఇతని ప్రకటా వ్యతిరేక దర్యలకు ధర్మసాగరం వ్యవసాయ కార్మిక ప్రజల సంఘటితపడి రజతలు, నాయీబ్రాహ్మణులు మరియు యితర వృత్తుల కార్మికులు రెండు నెలలుగా పనులు చేయడం మానుకున్నారు. వీరిపై పగబూని రకరకాల పనిముట్లు దొంగిలించి పెడుతూ చేసించి, వారిలేవ్వో ఉన్నదానలు. కుండలు పగలగొట్టి నష్టం చేయడం జరిగింది. అయినా ఉద్యమం బలంగా నడుస్తున్నది. ఉద్యమాన్ని అణచేందుకు గ్రామములకు వారిలోవారికి తగుపెట్టి దీంతీముటకు తన మూకలను దెంచిన వీరవిధేయుడు. ఇతనిని రామస్వామి, బొమ్మరాజు, బొడ్డు తిరోగ్యం, మెకిలయ్య కొంతం, చిన్నహుస్సేను, రావుల నారాయణ రెడ్డి చిన్న కృష్ణారెడి వగైరాలతో, ఆగస్టు నెల 12,13 తేదీలలో దాడి, రేగులో ఆరు నేసిన బట్టలపై ద్రావకం చల్లినారు. ఎలిమినేటి రూపాయల బట్టలు నష్టము కాజేసి. ఇతని అనుచరులు ద్రావకతో నిండిన సీసాలు బలుకొని బట్టలపై చల్లుతు డగా పట్టుకొని పోలీసులకు అప్పజెప్పుటకు వీరిద్దరు రామస్వామి బతి ని రామస్వామి, విచారణ చేయకుండా పోలీసులు వదిలివేశారు. పోలీసుల వద్దకు కూడా వీరికి సంబంధించి వీరే చెప్పుకుంటూ ఈ దుర్యలవల్ల కనీస రక్షణకూడా పోలీసుల ద్వారా గ్రామప్రజలకు లభించక అనేక కష్టములు పొందుతున్నారు.

మహాలింగం పల్లి, నారాయణగిరి, ముప్పారం, యెనుకపల్లి సాయిపేట గ్రామాలలో ఈ ముఠాను చెందిన వారు ప్రాణం. బూతులు తిట్టి కొట్టడం, రైతు, వ్యవసాయ కార్మికుల ఘనములలో అక్రమంగా ప్రవేశించడం లాంటి అక్రమ తీర్మానాలు చేయుట. వ్యతిరేకించిన కమ్యూనిస్టు కార్యకర్తలమీద హత్యాయత్నం చేయుటకు ప్రయత్నించడం మొదలగు పనులు చేయుచున్నారు.

మన పురం జిల్లాకు కమ్యూనిస్టుపార్టీని అణచుట పేరుతో, జిల్లాలోవున్న ఎమ్మెల్యేలు, ప్రతుకపేట దొంగ సంతకాలు పెట్టి రావుల ముకుంద రెడ్డి, మొదలైన కనకయ్య, గదం రామస్వామి వగైరా అధికార్ల వద్దకు, వందల బారాల ఎమ్మెల్యేలు వ్రాయించి పంపి సంతకాలు చేయించినా. ఎలిమినేటి పై అధికారులకు చెప్పుకున్నా. అధికారులేమో భూమి ఆక్రమణలు చూస్తూ పూరకుంటారు. రెవెన్యూ వారేమో కాలువ మా అధీనములోలేదు కనుక మేము దోక్కయము చేసుకొనుటకు వీలులేదంటారు. పి. డబ్ల్యు. డి. వారేమో బందోబస్తు చేయుటకు మేము పోలీసువారము కాదంటారు. గత సంవత్సరం కాలువ చివరగల గ్రామాల రైతులు ఎన్ని వర్యాయములు మొర పెట్టుకున్నను, యీ అక్రమాలు నివారించబడలేదు. నీరు సరిగా లభించక, అనేక గ్రామాల రైతులు అనేక కష్టనష్టములపాలు గావలసి వచ్చెను, ఈ ప్రకారము చివరి గ్రామాల ఇక్కట్టుల గురించి ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం మొర పెట్టుకొనుటజరుగుచునేయున్నది. కాని సరియైన దర్యలు గైకొనబడలేదు.

గత సంవత్సరంము, పుడవల్లి కందువాడు, తక్కశీల, మారామునుగాల, ప్రాగుటూరు, శేరివల్లి, యిటిక్యాలహుడు మొదలయిన చివరి గ్రామాల రైతులు నీరుసరిగా లభించనందున పంటలు సంతక చాలా నష్టములు పొందియున్నారు. ప్రభుత్వము వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా నీటి పన్ను గూడ వసూలు చేశారు.

ఈ ప్రాజెక్టు క్రింద దాదాపు లక్ష ఎకరాలు అయకట్టు క్రిందికి తేబడుచున్నది. కాని భూములు దక్కుచేయుటకు, బండింగు నిమిత్తము, బుర్‌డోజర్లు సరఫరా చేయబడుట లేదు. ఇందువల్ల రైతులు కొత్తగా తరి చేయుటలో అనేక యిబ్బందులు పడుచున్నారు. రసాయనిక ఎరువుల సరఫరా గూడలేదు

ప్రభుత్వమువారు క్రింది చర్యలు తక్షణమే తీసుకుంటారని మనవి చేయుచున్నాను.

1. ప్రాజెక్టుప్రాంతమును ఆంధ్రప్రదేశ్‌లో చేర్చుచుటకు సత్వరచర్యలు గైకొనాలి.

2. ప్రతిసంవత్సరం ప్రధాన కాలువకు వడుచున్న గండ్ల విషయంతో శ్రద్ధ తీసుకొని ఇకమీదట వడకుండా గట్టిచర్యలు గైకొనాలి.

3. ఈ సంవత్సరాంతములోగా, వచ్చే సీజనులోగానైనా మిరియన్న కాలవ నిర్మాణము పనులు పూర్తిచేసి కాలవ పూర్తి చేసి యోగములోకి తేవాలి.

4. రసాయనిక ఎరువుల సరఫరా విరివిగా చేయాలి. దీనున్నంతవరకు బుర్‌డోజరు ట్రాక్టర్లు సరఫరా చేయాలి.

5. కొత్తగా మొదటిసంవత్సరము పాగు చేసుకొనే భూములకు నీటి పన్ను తీసుకోకూడదు. రెండవ సంవత్సరము సగ్గిగింట అర్థము నీరు రుచా. నాల్గవ సంవత్సరము పూర్తిగాను వసూలు చేసుకుంటేసేగాని. రైతులు బాగుపడజాలరు. మొదటి సం॥నుండే నీటి పన్నును వసూలు చేయుచున్నారు. ఇది అక్రమము.

(6) ఈ కాలవ క్రింద ఒక పంటకు మాత్రమే నీరు యిస్తున్నారు. రెండవ పంటకు నీరు ఖచ్చితంగా ఇచ్చే ఏర్పాటు చేయాలి.

పై సూచనలు ప్రభుత్వమువారు ఆలోచించి తక్షణ చర్యలు గైకొంటారని ఆశించుచున్నాను.

లేఖలు

బాపట్ల సమితి ఆఫీసులో లంచగొండితనం

మహాశయా:

బాపట్ల సమితి ఆఫీసు వ్యాపారాలలో గుమాస్తాలవల్ల ప్రాథమికోపాధ్యాయులు అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. ప్రతిచెల్లింపులకు చెక్కు నిమిత్తం ప్రధానోపాధ్యాయులు ఆఫీసుకు వెళ్ళవలసి వున్నది. చెక్కు యివ్వడానికి రెండు రూపాయలు గుమాస్తాకు చేరిందాలి. అలా చెల్లి దరిమెలకు చెక్కు మీద సంతకము చెయ్యబోదేసారికి అడిగి పంపిస్తేయుదును. అందువల్ల ముందుగానే రెండురూపాయలుమనుపు చేరిందాలి. ఇక చెల్లింపులు. ఇంక్రిమెంట్లు మంజూరు కావడానికి ఎన్నో ఆటంకాలు పెట్టుతున్నారు. కొంతమంది ఉపాధ్యాయులకు సంవత్సరం నుంచి కూడా ఇంకాయి జీతాలు చెల్లించ. సంసనిల్లులు వాచిపెట్టి నానా యిబ్బందులపాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఇరవు గుమాస్తాల లంచగొండితనం ఆఫీసులో ప్రత్యక్షంగా కనుపిస్తున్నది అధికారులు చూస్తూనే వుంటారు. ఈ గుమాస్తా లిద్దరూ ఉపాధ్యాయులు జరిగల్లాగా తమ ఆధీనంలో వచ్చిన దరఖాస్తులకు అప్పుడే పరిష్కారాలను దసరా మామూళ్ళకు అప్పుడే పరిష్కారాలను నియమించారు. జీతాలు బిల్లులు తయారుచేయుటకు మినహాయింపు చుపుంటారు.

కనుక, పై అధికారులు జిల్లాలంగా ఈ సమితిలో గుమాస్తాలుగా వుంటూ, ఉపాధ్యాయులను అనేక యిబ్బందులకు గురిచేయుచున్న ఆ గుమాస్తాలిద్దర్ని బదిలీచేసి వర్యతీసికొని వలసినదిగా విన్నవిస్తున్నాను. ఇట.

మాతృక్కి పాండురంగారావు,
కార్యవర్గ సభ్యుడు.
గుంటూరుజిల్లా ఉపాధ్యాయ పరిషత్తు
కొత్తపాలెం.

మహబూబ్‌నగర్ జిల్లా పి. డబ్ల్యు. డి. వారికి రు 8 ల కనువుపిత్యం

మహాశయా,

పి. డబ్ల్యు. డి. కార్మికులందరికి రు. 8 ల కనువుపిత్యం యివ్వాలని జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా పి. డబ్ల్యు. డి (బి.ఎం.) వర్కర్సుకు యివ్వబడలేదు. నలగొండ జిల్లా వర్కర్స్‌కిందరికి పై జి. ఓ లను వర్తింపచేస్తున్నారు. కాని మహబూబ్‌నగర్ జిల్లా అధికారులు ఈలాంటి సర్దుబాటు జరిగి అవకం మించుచున్నారు. ఎన్నితరాలకాయిదా దీనిని మహబూబ్‌నగర్ జిల్లాలోనాడా అమలు జరిపించాలని కోరుచున్నాను. ఇట.

మహమ్మద్ అబ్దుల్ కాదర్.
ప్రధాన కార్యదర్శి. పి. డబ్ల్యు. డి బి వర్కర్సు యూనియన్ సర్కిల్.

ఉపాధ్యాయుల పెన్షన్

మహాశయా:

1-4-61 వ తేదీ తర్వాత జి. ఓ. యం. యస్. నం 3378(విద్య)తి 2-11-61 ప్రకారం రిటైరైన ఉపాధ్యాయుల పెన్షను. మునలివారి కివ్వబడిన "వార్ధక్య పెన్షను" కంటె తక్కువగా నున్నది. రిటైర్డు టీచర్లకు యీ పెన్షను తప్ప వేరే జీవనోపాధి వుండదు వారిని పోషించువారు గూడ నుండరు

ఆహార ఎద్దడులు విపరీత ధరవరల నమురుచిన "పెట్రోలు ఇక్రిజా" మంజూరు చేసి. పెన్షను మొత్తమును హెచ్చించి పెన్షను టీచర్ల దుస్థితిని దాటు పరచేవరకు ఆశించుచున్నాను.

ఉపాధ్యాయ వృత్తిని పోషించుచుండు పరిపాటి. దానివలన వారికి కలుగుచ్చేయోజన మేమీ లేదు. సెకండరీగ్రేడు టీచరుకు రు 35 లు, హయ్యర్ గ్రేడు టీచరుకు రు 25 లు ఎట్టికి రు 10 లకు తక్కువగాని పెన్షను యిచ్చుట కనీస ధర్మము

టీచరు పెన్షనర్లకు "రెంబర్సుమెంటు ఇంక్రిజా" యివ్వనందుచేత వారు కష్టపడుచున్నారు. దాని నిచ్చుట వలన ప్రభుత్వముకు పెద్ద నష్టము కలుగదు.

పెన్షను రూలు అమలులోనికివచ్చి నాలుగు సంవత్సరములైనను కొందరికి కలకను రాలేదు. అక్కొంతమంది జనరలు. అలా పదవీ బాధితులు. పరిష్కారము అధ్వాన్నంగా తగు శ్రద్ధ తీసికొని. టీచర్లు ప్రాణికి యుద్ధ కాలములోనే మంజూరు చేసేవరకు మన పి. ఇట.

ఇదయగిరి వెంకటకృష్ణయ్య. పి. ఎ. టి యు డి రిటైర్డు టీచర్సు కంఠం. 25-9-65.

కందుకూరు - కొత్తపట్నం బస్సులు

మహాశయా,

కందుకూరునుండి నేరుగా కొత్తపట్నం పోవు బస్సులు జాతీయం చేయక పూర్వము నడుచు చుండెడివి. తర్వాత ఆ బస్సులు ఒంగోలునుండి కందుకూరువరకే పరిమితము చేసిరి. ఇటీవల కందుకూరునుండి ఉదయం 7-15 కు వచ్చు బస్సును మారుచు ఒక నెలక్రిందట రద్దు చేసిరి. కందుకూరు నుండి, సింగరాయకొండ, ఉంగుటూరు వగైరా ప్రాంతములనుండి ఒంగోలుకు పొద్దున్నే వచ్చువారికి చాలా ఇబ్బంది కలుగుచున్నది. ఒంగోలు పట్టణములో పాలు పట్లలు కూడా సకాలములో అందుటలేదు. ప్రయాణీకుల సౌకర్యము దృష్ట్యా ఈ బస్సును వెంటనే పునరుద్ధరించగలరు.

అలాగే, ఒంగోలునుండి నేరుగా హైదరాబాదు వెళ్ళు రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారి డీలక్సుబస్సు ఇటీవల రద్దుచేసిరి ఈబస్సు ఒంగోలు తాలూకా ప్రజలకు చాల ఉపయోగము. ఈ బస్సు రాత్రి 8 గంటలకు బయలుదేరి ఉదయం 6-30 గంటలకు హైదరాబాదు చేరును. గ్రాండు ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు పోవలసిన్న వారి తక్కువ. నెల్లూరునుండి హైదరాబాదు రోడ్డు బస్సు దూరప్రకారము నడపబడుచున్నది. కాన ఈ బస్సును ఆశ్రయించి అర్థవంతులేదు. ప్రయాణీకులకు బాగుగా వసతిగాయున్న ఆర్. టి. సి. కి బాగుగా ఆదాయము వచ్చుచున్న యీ బస్సును వెంటనే పునరుద్ధరించ ప్రార్థన.

ఇట,
నిమ్మిరి నరసింహారావు,
ఒంగోలు.

వ్యవసాయవస్తు ధరలు

విజయవాడ, ఆగస్టు 31

విజయవాడ రిజినల్ అసిస్టెం

అంబాలలో సైనికులపై పాక్ విమానాల దాడి

సెయింట్ పాల్స్ కెథెడ్రల్ ధ్వంసం; కంటోన్మెంటు పొంతంలోని ఆంగ్లికన్ చర్చికి విశేష నష్టం

అంబాలా, సెప్టెంబరు 20.

పాకిస్తానీ విమానాలు నేటి తెల్లవారుఝామున అంబాలా లోని అతి పురాతనమైన సెయింట్ పాల్స్ చర్చిపై రెండు డెయ్యిపానుల బాంబులు వేసిన ఫలితంగా, చర్చి ధ్వంసమై పోయింది.

చరిత్ర ప్రసిద్ధిగల ఈ చర్చి 150 సంవత్సరాల క్రితం నిర్మితమైనది.

శత్రు విమానాలు వేసిన బాంబులు చర్చి పై కప్పును పూర్తిగా నాశనం చేసినవి. హాలులో ఉన్న దైవ పీఠంపై పడ్డాయి. హాలుమొత్తం అగ్నిజ్వాలలమయమైంది.

గత సాయంత్రం 7—30 గంటలనుంచి మరుసటి ఉదయం నాలుగున్నర గంటలవరకూ శత్రువిమానాలు ఆరుసార్లు అంబాలాపై దాడికి ప్రయత్నించాయి.

గతరాత్రి మన విమాన విధ్వంసక శతఘ్నులు నాలుగుసార్లు కాల్పులు జరిపాయి.

పాక్ విమానాలు బాంబులు వేసిపోయిన తర్వాత, చర్చిశిథిలాలను సందర్శించిన ఒక ఎ. టి. ఐ. విలేకరి చర్చిగోపురం ఒక్కటే బాంబుదాడికి దెబ్బతినకుండా నిలిచివున్నదని తెలియజేస్తున్నాడు.

చర్చి ఆవరణ అంతటా అల్యూమినియం పూత పూయబడిన రేకుల ముక్కలు, పెక్కు దూలాలు, రంగు రంగులుగా కళాత్మకంతో తయారైన గాజు సామాన్లు, ఇటుకలు, తొలిపోయిన టెలిఫోన్ తీగలు, విద్యుత్తీగలు, భీభత్సంగా పడిఉండటం పి. టి. ఐ. విలేకరి చూశాడు.

దాడి జరిగిన తర్వాత, అమృత్‌సర్ బిషప్ రెవరెండ్ డబ్ల్యు. సి. ఆనంద్ చర్చి శిథిలాలను సందర్శించి "భగవంతుని ఆలయాన్ని కూలాలని శతవిధంగా ధ్వంసం చేయటం నా హృదయాన్ని ఛిన్నాభిన్నం చేసివేస్తున్నది" అని పి. టి. ఐ. విలేకరితో అన్నారు.

విన్న ఉదయం పాకిస్తానీలు చేసిన బాంబుదాడి, అంబాలా కంటోన్మెంట్‌చర్చి దెబ్బతినటంతట్లు ఆయన తీవ్రవిచారాన్ని వ్యక్తం చేశారు.

కంటోన్మెంట్‌లోని ఆంగ్లికన్‌చర్చి బాంబుదాడికి గురిఅయిన వెంటనే, అందులో పూజిస్తున్న భాగాలలో కొన్నింటికి నిప్పంటుకున్నది.

అమృతసర్, సెప్టెంబరు 20 : అమృత్‌సర్‌పై దాడిచేయటానికి పాకిస్తానీ సాబర్ విమానాలు నిన్న అయిదుసార్లు ప్రయత్నించాయి. మన విమాన విధ్వంసక శతఘ్నుల కాల్పులవల్ల ఆ ప్రయత్నాలు విఫలమైనాయి.

—:o:—

మెహతా మృతికి రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 : గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ పెహతా, ఆయన భార్య శ్రీమతి బెల్ మరణంపట్ల రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్, కేంద్ర మంత్రులు తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

మెహతా దంపతుల విషాద మరణం పట్ల సంతాపం కలిగించినదని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆయన గుజరాత్ గవర్నర్‌గా ఒకే పందేశం పంపుతూ ముఖ్యమంత్రి కుటుంబానికి తన హృదయపూర్వక సానుభూతి అందజేయవలసినదిగా కోరారు.

ప్రధానమంత్రి సంతాప సందేశం పంపుతూ శ్రీ మెహతా దేశసేవకు తన జీవితాన్ని అంకితం చేశారని, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన ఎంతో విజయం సాధించారని అన్నారు.

శ్రీ మెహతా జీవితసంగ్రహం

శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా 1899 ఫిబ్రవరి 19న జన్మించారు. బొంబాయి విశ్వవిద్యాలయంలో పట్టభద్రులై 1920లో రాజకీయరంగంలో ప్రవేశించారు. అప్పటి నుంచి నేడు విమాన ప్రమాదంలో మృతి చెందినవరకు 45 సంవత్సరాలపాటు వివిధ పదవులలో ఆయన దేశసేవ చేశారు.

స్వదేశ సంస్థానాల ప్రజలు హక్కులకై పాల్గొన్న పోరాటంలో ఆయన ప్రముఖ పాత్ర వహించారు.

భావనగర్ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపనకు కృషిచేసి శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుగా వ్యవహరించారు. తదుపరి సంస్థానానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైనారు.

బిల్లా, ప్రదేశ్ కాంగ్రెసు పంథు నాయకుడుగాను, కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడుగాను, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శిగాను ఆయన పదవులను నిర్వహించారు.

ప్రత్యేక రాష్ట్రంగా సౌరాష్ట్ర అవతరించడంతోలనే ఆయన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టారు.

1952 నుంచి 1957 వరకు ఆయన లోకసభ సభ్యుడు, పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా, అంచనాల సంఘం అధ్యక్షుడుగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమచరిత్ర పరిశీలన సంఘానికి కార్యదర్శిగా వ్యవహరించారు.

నేడు దేశమంతటా ఎంచాయితీ రాజ్యంగా అవతరించిన ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సూత్రాన్ని రూపొందించడంలో శ్రీ మెహతా పాత్ర మరువరానిది. మెహతా కమిటీ సిఫారుచేసే పంచాయితీ రాజ్యానికి ప్రతి పదిక.

స్వర్గీయ గాంధి, నెహ్రూ, పటేల్‌వంటి ఉగ్ర నాయకులతో ఆయన సన్నిహిత సంబంధాలను కలిగి ఉండి వారి ప్రశంసలను పొందారు.

రాజకీయంగా పాకిస్తాన్‌కు ఓటమి

భద్రతామండలి తీర్మానంపై పరిశీలకుల అభిప్రాయం

న్యూయార్క్, సెప్టెంబర్ 20 : సెప్టెంబర్ 22వ తేదీన భారత్, పాకిస్తాన్‌లు రెండూ తమ పోరాటాన్ని నిలిపివేయాలని ఆదేశిస్తూ, భద్రతామండలి నేడు ఆమోదించిన తీర్మానంలో భారత్‌కు ఆశాభంగం కలిగించే అంశాలు కొన్ని ఉన్నప్పటికీ, దౌత్యరీత్యాను, రాజకీయంగాను ఆ తీర్మానం పాకిస్తాన్‌కు హాని కలిగించినదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

యుద్ధవిరమణ ప్రతిపాదనకు భారత్ సుముఖత్వాన్ని వ్యక్తం చేసిన విషయాన్ని, పాకిస్తాన్ విముఖత్వాన్ని చూపిన విషయాన్ని తీర్మానంలో గుర్తించడం జరిగింది. రెండు దేశాలనుంచి "నైవిధ్యంలో కూడిన సమాధానాలు" వచ్చినవని తీర్మానం పీఠికలో పేర్కొనడమే ఇందుకు నిదర్శనమని పరిశీలకులు అంటున్నారు.

రాజకీయ అంశాలపై మలేసియా అసమ్మతి

తీర్మానంలోని రాజకీయమైన అంశాలపై మలేసియా, సంశయాలను వెలిబుచ్చింది.

పాకిస్తాన్, జోర్డాన్‌లు ఎంతగా ప్రయత్నించినప్పటికీ, కాశ్మీరు సమస్యపై మెజారిటీ తీర్మానాలను గురించి ఈ తీర్మానంలో ఏ విధంగాను ప్రస్తావించడం జరగలేదు.

కాశ్మీరు సమస్యను స్థానికస్థాయిద్వారా పరిష్కరించడంపేరు "స్వయం నిర్వాహక సమస్యగా" కలిగిస్తుంటే దుర్యోధనాన్ని ఏర్పాటుచేయాలన్న అంశాన్ని, యుద్ధవిరమణతో జతపరచేటట్లు చేయడానికి పాకిస్తాన్ చేసిన అనేక ప్రయత్నాలు విఫలమయ్యాయి.

1962లో చైనా, అయూబ్‌ఖాన్‌లు చేసిన సంయుక్త ప్రకటనకూడా తీర్మానం పీఠికలో ప్రస్తావించ జేయడానికి పాకిస్తాన్ విఫలయత్నం చేసింది. కాశ్మీరు అంశకు సంబంధించిన ఇతర విషయాలపై ఉభయ దేశాల మధ్య విభేదాలు ఇంకా పరిష్కారం కాలేదన్న అంశం మాత్రం తీర్మానంలో ఉన్నది.

భారత్‌కు సచ్చజెప్పడానికి ఉథాంట్ యత్నం

బేషరతుగా యుద్ధవిరమణకు భారత్ సంసిద్ధతను తెలిపిన విషయాన్ని గుర్తించడంలో తాను ఎందుకు విఫలమైనదీ ఉథాంట్ నేడు భారత ప్రతినిధులకు వివరించారు.

భద్రతామండలి తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత శ్రీ థాంట్ తన శైథిల్యాన్ని గురించి భారత ప్రతినిధివర్గానికి నచ్చజెబుతూ తాను పంపిన సందేశం సమాధానం సెప్టెంబరు 16వ తేదీన అందినదని, 16వ తేదీగల తన లేఖను పంపక ముందే ఇది అందినదనడం విస్మయం కలిగిస్తుందని, అయితే అలాంటి లేఖనే అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు, శ్రీ శాస్త్రి లేఖ తనకు చేరకముందే, పంపివేయడం జరిగిందని తెలిపారు.

ఉభయ దేశాల వైఖరిలోగల వ్యత్యాసాన్ని గుర్తించడంలో సమితి ప్రధాన కార్యదర్శి విఫలమైనందుకు మలేసియా ప్రతినిధి శ్రీ రాధాకృష్ణరామణి, భారత ప్రతినిధి శ్రీ చాగ్లా కూడా విమర్శించారు.

శ్రీ శాస్త్రి సమాధానాన్ని ప్రాథమిక వివేచికలో పొందుపరచినందువల్ల ఇప్పుడు తిరిగి దానిని గురించి ప్రస్తావించడం అవసరంలేదని తాను అభిప్రాయపడడం జరిగినదని శ్రీ ఉథాంట్ సమాధానమిచ్చారు.

—:o:—

లాహోర్ రంగంలో పాక్ జెట్ కూల్చివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : లాహోర్ రంగంలో నేటి మధ్యాహ్నం జరిగిన వైమానిక యుద్ధంలో భారత వైమానిక బలగం పాకిస్తాన్ శాబర్‌జెట్ విమానాన్ని కూల్చివేసింది. వైమానిక యుద్ధాలలో మన విమానాలు కూల్చివేసిన పాక్ శాబర్ జెట్‌లలో ఇది 32వ విమానం.

—:o:—

సైనా జోక్యం

అరబ్ రిపబ్లిక్ ఆందోళన

లియో, సెప్టెంబరు 19: ఫిలిప్పీన్ పంథుల్ని ఆసియా ఉద్రిక్తంగా వున్న పరిస్థితులను వినియోగించుకొనడానికి కమ్యూనిస్టు చైనా ప్రయత్నించడం పట్ల అరబ్ రిపబ్లిక్ అధికారవర్గాలు ఆందోళన వ్యక్తపరుస్తున్నవి.

1956 లో సూయెజ్ యుద్ధం సమయంలో ఆంగ్లో—ఫ్రెంచి ప్రభుత్వాలు అరబ్ రిపబ్లిక్‌కు ఇచ్చిన హెచ్చరికలకు ఇప్పుడు భారతదేశం కమ్యూనిస్టు చైనా ఇచ్చిన హెచ్చరికలకు ఉన్నగా పోలికలు కలవని కూడా కయిరో లోని అధికార వర్గాలు వివరిస్తున్నవి.

—:o:—

లేనిపోని సాకులతో కియ్యానికి యత్నం

చైనా తాజా లేఖపై అధికార వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—సిక్కిం పరిహద్దులో జెట్ భూభాగంపై భారత్ నిర్మించినదని ఆరోపిస్తున్న సైనిక స్థావరాలపై సమస్త తన ఖేదికి తామే స్వయంగా చేసిన ప్రతిపాదనను చైనా నేడు నిరాకరించడం "అసాధారణ"మని అధికార వర్గాల వారు నేడిక్కడ వివరించారు.

ఈ సూచనను మనం ఇదివరకెప్పుడో అంగీకరించనందువల్లనే తామిప్పుడు నిరాకరిస్తున్నట్లు చైనా నేటి లేఖలో వాదించింది.

ఈలాంటి వాదన అసాధారణమని, అధికార వర్గాలవారు అన్నారు.

తాము ఆరోపిస్తున్నట్లుగా ఆ స్థావరాలు అక్కడ ఉన్నాయని భారత్ అంగీకరించిందని వారు చెప్పుతున్న వక్రభాష్యం అర్థరహితం. ఒకవేళ అది నిజమే అయి ఉంటే, సమస్త తన ఖేదికి భారత అంగీకరించి ఉండేది కాదని అధికారులు వివరించారు. భారత్ కలవరిస్తే ఏదో ఒక సాకుకల్పించుకోవాలనిచైనా యత్నిస్తున్నట్లు ఈ ధోరణివల్ల వ్యక్తమవుతున్నదని అధికారవర్గాలవారు వివరించారు.

—:o:—

శాస్త్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మంగోల దేశంపై దురాక్రమణ దిగదు.

"ఆసియా రాజ్యాలపై భారతదేశం పెత్తనం చెలాయిస్తున్నదని చైనా అభిప్రాయం అందుచేతనే అది తన దురాక్రమణ వైఖరిని సమర్థించుకొనడంకోసం ఆసియా రాజ్యాల పంక్తిలోనికి నడిస్తున్నది. ఆసియాలో ఆధిపత్యాన్ని హస్తగతంచేసే చైనా ప్రధాన లక్ష్యంగా కన్పిస్తున్నది. అత్యంతగౌరవంగల ఏ దేశమూ దీనిని అంగీకరించజాలదు. (సభలో హర్షధ్వనులు.)

"ఆసియాలోని ప్రతి దేశం అతి చిన్న దైనా, పెద్దదైనా, దుర్బలంగా ఉన్నదైనా లేక బలీయమైనదైనా సమాంతర ప్రాతిపదికపై తన స్వాతంత్ర్యాన్ని, సర్వసత్తాక ప్రతిపత్తిని రక్షించుకొనే హక్కును పూర్తిగా కలిగివున్నది. (తిరిగి హర్ష ధ్వనులు.)

"చైనా పెత్తనాన్ని ఈ దేశాలలో ఏ ఒక్కటీ ఆమోదించజాలదు.

"భారతదేశంలో అంతర్భాగమైన కాశ్మీరును గురించి మనం ఏమిచేయాలో, ఏమిచేయకూడదో శాసించే అధికారం తనకు కలదన్న చైనా వాదాన్ని మనం పూర్తిగా తిరస్కరిస్తున్నాము(పెద్ద పెట్టున జయధ్వనులు).

"చిన్న చిన్న విషయాలపై ఏర్పడిన విభేదాలను శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకొనడానికి మనం ఇప్పటికీ సిద్ధంగా ఉన్నాము. అదే ఏమైనప్పటికి చైనా తన శ్రేయోభంగదుడుపును మరొక 72 గంటలపాటు పొడిగించికూడా సిక్కిం, అడక్‌లు రెండింటిలో మన పరిహద్దు చౌకీలపై ఇప్పుడే కాల్పులు ప్రారంభించడాన్నిబట్టి దురాక్రమణతోకూడిన దాని ఉద్దేశ్యాలు తేటతెల్లమవుతున్నవి.

"చైనీయులు దురాక్రమణకే ఒడిగట్టినట్లయితే మన శక్తిసంతటిని ధారవోసి దేశాన్ని రక్షించుకొంటాము.

"చైనా లేఖకు ఈ వేళనే సమాధానం పంపిస్తాము".

భద్రతామండలి తీర్మానంపై నేడే ప్రకటన

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఆమోదించిన తీర్మానం పూర్తి పాఠం ఇంతకు ముందే తనకు అందినదని శ్రీ శాస్త్రి సభవారికి తెలియజేశారు. "సహజంగా దానిని జాగ్రత్తగా, శ్రద్ధగా పరిశీలించవలసి ఉన్నది. "రేపు సభలో దానిపై నేను ఒక ప్రకటనను చేయవచ్చునని" కూడా ఆయన చెప్పారు.

లడక్, సిక్కింలలో చైనీయులపై ఎదురు కాల్పులు జరపడానికి మన సేనలకు ఉత్తర్వులు జారీ అయినవా అని శ్రీనాథ్ పాయ్ అడుగగా మన వారిని ప్రతిఘటిస్తామని, వారితో పోరాడుతామని మాత్రమే తాను ఇప్పుడు చెప్పగలనని ప్రధాని జవాబిచ్చారు.

"టిబెట్‌లో భూతాన్ని చంపడంద్వారా భారత్ ప్రతీకార చర్యను తీసుకోగలదా" అని డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ప్రశ్నించగా ప్రధాని ఎలాంటి జవాబును ఇవ్వలేదు.

—:o:—

19 మంది రైల్వే కార్మికుల మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : పాకిస్తాన్ బాంబులు వేయడం ఫలితంగా ఇంతవరకు 19 మంది రైల్వే కార్మికులు మరణించారని, నేడిక్కడ అధికారయుతంగా తెలియవచ్చింది.

మన విమాన విధ్వంసక శతఘ్నుల దెబ్బకు లూధియానా సమీపంలోని హెలన్ గ్రామంలో కూలి పడిపోయిన ఒక పాకిస్తానీ జెట్ విమానాన్ని పరిశీలిస్తున్న గ్రామీణులు.

భారత్, పాక్ పోరాటం:

పరిష్కార సూత్రానికై భద్రతామండలియత్నం

3 గంటలు చర్చించినా అంగీకారం కుదరని స్థితి: నేడు ఉదయం సమావేశం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 19—భారత్ పాకిస్తాన్‌ల మధ్య ప్రస్తుత పోరాటాన్ని నిలిపివేయడానికి పరిష్కార సూత్రాన్ని రూపొందించడానికి భద్రతా మండలి సభ్యులు నేడు మూడు గంటలపాటు జరిపిన చర్చలు ఏ విధమైనా పరిష్కార సూత్రమేదీ రూపొందలేదు.

యుద్ధ విరమణ — కాశ్మీర్‌లో కాశ్మీర్ సమస్య పరిష్కారానికై చర్చలు జరపవలసిందన్న విజ్ఞప్తిని కూడా పోడించాలా లేదా అనేదే చిక్కు సమస్యగా పరిణమించిందని అభిజ్ఞవర్గాలవారు పేర్కొన్నారు.

యుద్ధ విరమణలో, కాశ్మీర్‌లో స్థితి స్థితి జరిపే చర్చలను పోడించాలని పాకిస్తాన్ కోరుతున్నది. భారత్ అలా రెండు సమస్యలు కలవరాదని దృఢంగా తెలియజేసింది.

భద్రతామండలి సభ్యులు నేడు లోపాలు కారిగా జరిపిన చర్చలలో, ఉభయులకు సమ్మతమైన పరిష్కారాన్ని రూపొందించాలని యత్నించారు. మూడు గంటల సేపు చర్చలు జరిపిన పిమ్మట భద్రతామండలి తాత్కాలిక అధ్యక్షుడైన శ్రీ చార్లెస్ యోస్ట్ ఒక ప్రకటన చేస్తూ సమాలోచనలు ఇంకా కొనసాగుతున్నాయనీ, నేడు మండలి సమావేశం జరుగగలదనే ఆశిస్తున్నామని అన్నారు.

భద్రతామండలి భారత ప్రమాణిక కాలం ప్రకారం రేపు ఉదయం 7.30 గంటలకు జరపాలని తాత్కాలికంగా నిర్ణయించాలని ప్రతినిధులు అన్నారు.

ప్రస్తుతం పరిశీలనలో ఉన్న ముసాయిదా తీర్మానంపై ఆగ్రదేశాలవారికి ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తున్నది. ఆదేశించే రీతిలో తీర్మానించడానికి విముఖత వ్యక్తమవుతున్నది. కాశ్మీర్‌లో సమితి పరిశీలకుల సంఖ్యనెచ్చించాలని ముసాయిదాసూచిస్తున్నది.

—:o:—

అయూబ్‌కు రష్యా, బ్రిటన్‌ల లేఖలు

రావల్పిండి, సెప్టెంబర్: 19: రష్యా బ్రిటన్‌లు రెండూ అయూబ్‌ఖాన్‌కు నేడు వేర్వేరుగా లేఖలను పంపించాయి.

అయితే రష్యా బ్రిటన్ దౌత్య ప్రతినిధులు ఇరువురుకూడా తాము అయూబ్‌కు అందజేసిన లేఖలలోని వివరాలు బయట పెట్టడానికి నిరాకరించారు.

అయితే నిన్న రష్యా, బ్రిటన్‌లు ప్రధాని శాస్త్రికి అందజేసిన లేఖల వంటివే యీ రెండు లేఖలు అని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది.

భారత బలగాలకు అభిముఖంగా చైనీస్ మోహరింపు

గాంగ్‌టక్, సెప్టెంబర్ 20—సరిహద్దు వరకు చైనీస్ సేనలు వచ్చినవని సిక్కిం, భూటాన్‌లలోని భారత రాజకీయాధికారి శ్రీ అవతార్‌సింగ్ నిన్న రాత్రి తెలిపారు.

నాథులాపద్ద చైనీస్ సైనికులు భారత బలగాలకు అభిముఖంగా మోహరించినట్లు అప్పటికి పెట్టినట్టివి విలేఖరులు పేర్కొన్నారు.

సక్రమంగా నిత్యావసర వస్తువుల సరఫరా నిర్వహణ

అక్రమ నిల్వలు చేసేవారిపై కఠినచర్యలు: సందా హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20

నిత్యావసర వస్తువుల సరఫరాను, పంపిణీని సమర్థవంతంగా నిర్వహిస్తూ, వాటి ధరలను అదుపులో పెట్టే బాధ్యత పారిశ్రామిక వేత్తలు, వాణిజ్యవేత్తలపైనా వున్నదని చేనేత వ్యవహారాల మంత్రి శ్రీ సందా అన్నారు.

నిత్యావసర వస్తువుల అక్రమంగా నిల్వచేసే వర్తకులపట్ల కఠిన చర్యలు తీసుకోవడం, నిబంధనలు ఉల్లంఘించినవారు అతి వేగం చర్యలు తీసుకుంటుందనీ శ్రీ సందా హెచ్చరించారు.

మార్కెట్టులోని నిత్యావసర వస్తువుల సరఫరా నిరంతరమూ కొనసాగించడానికి, వాటిని ప్రజలకు సరైన విధానంలో పంపిణీ చేయడానికి, ధరలను అదుపులో పెట్టడానికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు, పనిచేయగలదారులు సమన్వయపరచేందుకు ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సందా అన్నారు.

సైనిక అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసిన్నదు. ఈ పరిస్థితిని అందరూ గుర్తించాలి. వాణిజ్యవేత్తలు అక్రమ నిల్వలు కొనసాగించరాదు. పనిచేయగలదారులు కూడా తమ ఇబ్బందులు తగ్గించుకుని పనులు చేయాలి.

నిత్యావసరవస్తువులపట్టి నాణ్యతలు నిర్ణయించడం ఉన్నాయి. ఆహారధాన్యాలపై రేషనింగ్ నడిపించినప్పటికీ, ఇతర వస్తువుల రూపంలో నిల్వలుంచడం వాణిజ్య దారులు, పనిచేయగలదారులు సంయుక్త సభలూ చర్చలు నిర్వహించాలని శ్రీ సందా అన్నారు.

వాణిజ్యవేత్తలు తమంతట తాము ఒక స్వచ్ఛంద సంఘాన్ని ఏర్పాటు చేయాలనీ, ఈ సంఘం వస్తువుల ధరలను నిర్ణయించి ఆ ధరలకే వస్తువులు విక్రయించేలా చూడాలనీ, శ్రీ సందా సూచించారు.

ఈ స్వచ్ఛంద సంఘం నిర్ణయించిన ధరలకు వీ వ్యాపారస్తులందరూ అంగీకరించేటట్లే లక్ష్యాన్ని బహిష్కరించాలి. అటు తర్వాత ఆతనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే తగిన చర్య తీసుకొనటం జరుగుతుంది.

ఈ స్వచ్ఛంద అధికార సంఘంలో ప్రభుత్వ ప్రతినిధులు వాణిజ్య ప్రతినిధులు, పారిశ్రామిక ప్రతినిధులు, పనివారు దారుల ప్రతినిధులు, ఇతర సంస్థల ప్రతినిధులు ఉండవచ్చునని శ్రీ సందా అన్నారు.

ఢిల్లీలో తమ ఆధ్వర్యతలో ఏర్పడ్డ అధికార సంఘం ఒకటి నిర్ణయాలు చేయవచ్చునని, ఆ సంఘం చేసేలోగా నిత్యావసర వస్తువుల సరఫరా, ధరలు, పారిశ్రామికవేత్తలు, పనివారు ప్రతినిధులు పరిశీలించి నిర్ణయించగలరని శ్రీ సందా సూచించారు.

—:o:—

దేశంలో నిల్వలపైనే ఆధారపడాలి

విదేశాలనుండి ధాన్యం సరఫరా అనుమానాస్పదమని సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం వలన ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా, మనం విదేశాల నుండి ధాన్య సరఫరాలు అనుమానాస్పదం కావటం వేతనూ దేశంలోగల ధాన్యాల నిల్వలపైనే విశేషంగా మనం ఆధారపడి ఉండాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్య సేకరణ కార్యక్రమాలను తీవ్రతరం చేయాలనీ, ఉత్పత్తి దారుల నుండి సరాసరి ధాన్యం కొనుగోలుకు ఒక పథకం రూపొందించాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది.

ఒక లక్ష జనాభాకు పైగల పట్టణాలలో వెంటనే రేషనింగు అమలు జరపాలని కూడా కేంద్రం రాష్ట్రాలను కోరినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

పాక్ గ్రామాల్లో ప్రతి ఇంటా బంకర్లు

గత జనవరినుండే పోరాటానికి పాక్ సన్నాహం

పాక్ భూభాగంలో సియాల్‌కోట్ వద్దగల, సెప్టెంబరు 20 : అంతర్జాతీయ సరిహద్దుకు 10 మైళ్ల దూరంలోవున్న గ్రామాలన్నింటిలోను ప్రతి ఇంటిలోను పాకిస్తాన్ ప్రభుత్వం పటిష్టమైన బంకర్లను నిర్మించిందని, నిన్న ఆ ప్రాంతాలను సందర్శించిన పి.టి.ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

ఈ బంకర్లను అప్పుడప్పుడు నిర్మించబడుతూనే, కేవలం రెండు వారాలకు ముందుగాని, నిర్మాణం పూర్తిగా అసంభవం. అత్యవసర పరిస్థితులలో వాడాలిగా వీటిని నిర్మించారనటానికికూడా వాటి గిట్టుబడుతుందో చూస్తే అసంభవమని స్పష్టమే.

కొన్ని నెలలముందే పాకిస్తాన్ ఈ బంకర్ల నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నది. మారుమూల ప్రదేశాలలోకూడా ప్రతి వీధి లోను, ప్రతి ఇంటితోనివారూ తీవ్రపోరాటం సాగించాలని పాక్ పౌరులు అభిమతంగా కనబడుతున్నది.

ప్రశాంతంగా ఉండవలసిన గ్రామీణుల ఇళ్లలో ఈ బంకర్లు ప్రభుత్వం ఎందుకు నిర్మించింది? మిగ విలేఖరులకు సాబ్జ—ఇ—షిరీలో ఉండాలని నిర్ణయించుకున్న 40 మంది గ్రామస్థులు తెలియజేశారు.

నిన్న బసవరిలో శ్రీ అయూబ్‌ఖాన్ పాక్ లక్ష్యాన్నిగురించి ఎన్నికైన దగ్గరనుండీ ఇంటింటా ఈ బంకర్ల నిర్మాణం కొనసాగుతూనే ఉందని మధ్యవరుస్కుడయిన ఒక గ్రామస్థుడు తెలియజేశారు.

ఈ బంకర్ల నిర్మాణం కొనసాగుతుంటే గ్రామంలో వాలవిరణం అలి ప్రశాంతంగా ఉందేదని ఆ గ్రామస్థులు తెలియజేశారు.

ఈ సంఘటనలు తప్పితే ఆ ప్రాంతంలోని ప్రజలంతా పారిపోయారు. కొందరు భారత భూభాగంలోకి వచ్చారు. వారికి మన వారు ఆశ్రయం ఇచ్చారు.

భారత సైన్యం ఇటాలు పాక్ భూభాగంలో ప్రవేశించిన తర్వాత ముందుగా తమ ధాన్యాన్ని నిల్వచేసిన వస్తువులను పరిశీలించే పారిపోయారు.

ఆ ప్రాంతంలోని గ్రామీణులు గోధుమ, పశువులకు సరిగా కొనసాగించగలరని అనుకున్న పాక్ ప్రభుత్వానికి వారి చర్య అమిత నిస్పృహను కలుగజేసింది.

మీరు నెలకు

21 నెలలో	రూ. 255
36 నెలలో	రూ. 395
48 నెలలో	రూ. 545
60 నెలలో	రూ. 715
72 నెలలో	రూ. 895
84 నెలలో	రూ. 1095

రూ॥ 10 చొ॥ డిపాజిట్ చేసిన

ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు : కలకత్తా

యూకో బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ స్కీము

- నెలవారి కట్టవలసిన గరిష్ఠ మొత్తం రు. 500/-
- ఒక్కటి చేసినాగాని లేదా అంతకంటే పరిమాణంగాని అత్యంత ప్రారంభించవచ్చు.

ASP/UCO-32/65 T

ధర్మవరం పంచాయతీ సమితి, అనంతపురం జిల్లా.

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు ధర్మవరం పంచాయితీసమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసుగారికే, వారి ఆఫీసులో 30—9—65 తేదీన సాయంత్రము 4 గంటలవరకు సీలుచేసి టెండర్లు అందుకొనబడి, ఆదేదినము (30—9—65) న సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును.

పనిపేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	అమ్ముకం పన్ను	ఇ. ఎం. డి.	పని పూర్తి కావలసిన కాలము	కంట్రాక్టు స్వభావం
	రు.	రు.	రు.		ఎల్. ఎస్.
పంచాయతీసమితి ఆఫీసు భవనము నిర్మించుట.	15—00	0—30	1180	1సం.	కంట్రాక్టు

టెండరు నియమాలు వివరములు, నిర్దిష్ట ఫారములు, షెడ్యూళ్ళు, ప్లానులు కావలసినవారు 24—9—65 తేదీనుండి 29—9—65 తేదీ వరకు ఆఫీసు పనిదినములన్నింటిలో, పైన తెలిపిన టెండరు షెడ్యూళ్లు ఖరీదుకు ధర్మవరం సబ్—ట్రెజరీలో "పంచాయతీ సమితి ఫండ్స్—ధర్మవరం" అను ఖాతాకును సేల్సుటాక్సు మొత్తమును "XIIX—ఎ సేల్సుటాక్సు" అను ఖాతాకును జమకట్టి పొందిన రశీదు దాఖలుపరిచి, పొందవచ్చును. మరియు పైన తెలిపిన ఎర్నెస్టు డిపాజిటు సొమ్మును ధర్మవరం సబ్—ట్రెజరీలో "పంచాయతీసమితి ఫండ్స్, ధర్మవరం" ఖాతాకు జమకట్టి, సదరుచలాను టెండరుతో అందజేసి పంపుకొనవలెను.

ధర్మవరం, అనంతపురంజిల్లా. } ఐ. ఆదినారాయణగుప్త
బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు.

జలుబులు మరియు ఫ్లూ నుంచి యాధీయైన నివారణ పొందండి

అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అచ్చంగా వైద్యుని ఔషధ యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

- అనాసిన్‌లో వేగంగా నొప్పిని పోగొట్టే అసమాన పదార్థముల కూడిక గలదు.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన పరమల విగుంపును నశింపచేయును.
- అనాసిన్ జలుబులు మరియు ఇన్‌ఫ్లూయెంజా వల్ల కలిగే జ్వరమును తగ్గించును.
- అనాసిన్ తదుపరి నొప్పిని అనుసరించే అలసటను నీరసమును తొలగించుచున్నది.

Registered User: GEOFFREY MANNERS & CO. LTD.

అనాసిన్

చాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

రిజిష్టర్డు పత్రికలో ఆర్డరు నెం. లి. 10-10-65 పూర్తి ఎ. నాడు పాలపాయం. (క్షీరం)తో తినికుం చేఉబ్బసం రొమ్ముపడిశం దగ్గు, పూపిరాడకపోవడం మొదలైనవి నివారణమగును. జాబులు. ఇంగ్లీషులో వ్రాయండి.
Manager Shri Mahatma Nagababa Ayurvedashram P O Chirakot.U.P

ట్రెయినింగ్
వెలు 120 రు. నుండి 220రు. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లనుగను, టెలిగ్రాఫిస్టులనుగను, క్లర్కులనుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లనుగను, P. U. C; H. S. C, S.S.L.C. and Matric Passed or failed Boys & Girls)కు శిక్షణ యివ్వబడును. 1రు. ఎం. ఒ. వంపిన ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ ఫారము అడ్మిషనుకు పంపబడును.
Principal, B. T. &T. T College, Brodipet, Guntur-2 (Regd. By Govt)

గొంతుగనొప్పి?
పెప్సీ
శీఘ్రముగా నివారణ నిచ్చును!
పెప్సీరిక్త గొంతుగ నొప్పి, జలుబుగు, మరియు ప్రోంకైటిసనకు... శీఘ్రముగా ఉపశమ నము నివారణ చేయును. ఇది పిల్లలని కూడ సురక్షితమైనది.
అన్ని జనరల్ స్టోర్స్ మరియు కెమిస్టులందు దొరకును.
PEPS for COUGHS COLDS SORE THROAT
SHBI-FP.7 TEL
మద్రాస్ స్టేట్ కు డిస్ట్రిబ్యూటర్స్
మెస్సర్స్ మోతి & కంపెనీ,
పి. ఒ. బాక్సు నెం: 1902, మద్రాస్-1

ది ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీస్,
కార్పొరేటెక్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కాలనీ, తార్ నెం: 326/1, ఎమ్మిగనూరు పి. ఒ. (కర్నూలు జిల్లా)
నోటీసు
పై ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ కంపెనీ వారి వార్షిక సర్వసభ్య సమావేశము కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు (పి. ఒ.) యందున్న, కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో 1965 సంవత్సరం 29 వ తేదీ సోమవారము ఉదయము 11 గంటలకు జరుగును కంపెనీ సభ్యులకు ప్రత్యేకముగా విడివిడిగా పంపబడునున్న నోటీసులందు వివరించిన కార్యక్రమములను నడుపుటకు సమావేశమగును.
కంపెనీ షేర్ ట్రాన్సఫర్ పుస్తకము మరియు మెంబర్ల రిజిస్టరును, 1965 నవంబరు 22 వ తేదీ నుండి 1965 డిసెంబరు 6 వ తేదీ వరకు (రెండుదినములు కలిపి) మూసియుంచబడును.
బోర్డువారి అనుమతితో,
ఫర్ ది ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లి.,
ఫర్ ప్రొ ఎం. జి. జెన్సిన్,
(సం) ఎం రామన్న,
మేనేజింగ్ సెక్రటరీ, మేనేజింగ్ ఏజంట్స్.
తేది 12—9—1965, ఎమ్మిగనూరు.
గమనిక: సమావేశమునకు హాజరై వోటు చేయు హక్కు గల ప్రతి సభ్యుడు, తనకు బదులుగా వోటు చేయుటకై ఒక ప్రాక్సీని నియమింపవచ్చును. ఈ ప్రాక్సీ కంపెనీ సభ్యుడుగా నుండనక్కరలేదు.

భారత్ వాదానికి మలేసియా మద్దతు

కాశ్మీర్ సమస్యపై పాతతీర్మానాలను పస్తుతం తిరగతోడరాదని మండలికి హెచ్చరిక

అఖిలరాజ్యసమితి, సెప్టెంబర్ 19:

భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య ప్రస్తుత పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నదనీ అంతర్జాతీయ శాంతి భద్రతా రక్షణలో ప్రమాదం తలెత్తిన బాధ్యతను మండలి నెరవేర్చగలిగేదీ, లేనిదీ భారత్ పాకిస్తానీల మధ్య పరిస్థితిని చక్కదిద్దేందుకు తీసికొనే చర్యపై ఆధారపడి ఉన్నదనీ మలేసియా ప్రతినిధి శ్రీ రాధాకృష్ణరమణి నిన్న భద్రతా మండలి సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు.

ఈనెల 6 వ తేదీన భద్రతామండలి తీర్మానంలో పేర్కొన్న ఆగస్టు 5 వ తేదీకి ప్రాముఖ్యత నివ్వలేదని జోర్డాన్ ప్రతినిధి చేసిన వాదాన్ని శ్రీ రమణి నిశితంగాఖండిస్తూ, దేశవిభజననాడే భారత్, పాకిస్తాన్‌ల మధ్య చిక్కులు ప్రారంభమై నేటివరకూ కొనసాగుతున్నాయన్నారు.

ఈ దేశాల మధ్య అప్పుడప్పుడు హింసాత్మక చర్యలు జరుగుతున్నాయంటూ శ్రీ రమణి ఇలా అన్నారు: "గత ఆగస్టు 5 వ తేదీన ఒక సంఘటన జరిగింది. సమితి కార్యదర్శి నివేదిక దృష్ట్యా, సెప్టెంబరు 6 వ తేదీ తీర్మానంలో పేర్కొన్న ఆగస్టు 5 వ తేదీకి ప్రాముఖ్యత వుంది. ఈ తీర్మాన ప్రతిపాదకులు నవ్వులాట కోసం తీర్మానంలో 5 వ తేదీని పేర్కొనలేదు. లేదా కాలండర్‌లో ఆ తేదీ చూస్తూ కూర్చొనడం వారికి సరదా కాదు. సెప్టెంబరు 3 వ తేదీనాటి సమితి కార్యదర్శి నివేదికలో ఏడుచోట్లకు తక్కువ లేకుండా ఆగస్టు 5 వ తేదీని పేర్కొనడం జరిగింది. ఆలోజన పాకిస్తాన్ విద్రోహులు పొరుగుస్థలాలలో యుద్ధవిరమణరేఖనుదాటి భారత స్థావరాలపై దాడిచేశారు. ఆలోజనా ఆ తర్వాతా అనేక సంఘటనలు జరిగాయి. ఇందువల్ల ఈ తేదీ ప్రాముఖ్యాన్ని గురించి ఇంతకన్నా ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు.

"సమితి ఎంతకాలంగా వుందో, బహుశా అంతకాలంనుంచీ భారత, పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్‌పై సంఘర్షణ ఉన్నట్లుగా వుంది. సమితి ఉన్నంతకాలం యీ సంఘర్షణ వుంటుందేమో అని భయం కూడా వేస్తోంది. ఈ పరిస్థితులలో ఏవో కొన్ని పత్రాల నుంచి, ప్రకటనలనుంచి కొన్ని భాగాలను చదివి, ప్రజలను కలవరపరచడానికి ఎంతో అవకాశం వుంది.

"అయితే భద్రతామండలిముందు నేడు ఉన్న సమస్య చాలా పరిమితమైనది. దీనికి విస్పష్టంగాను, అసందిగ్ధంగాను సమాధానం కావాలి.

"మరో విషయాన్ని కూడా సభ్యులు గుర్తించాలి. కాశ్మీర్ సమస్యపై మండలి సమావేశాన్ని భారతదేశంగాని, పాకిస్తాన్‌గాని కోరలేదు. సమితి కార్యదర్శి నివేదికపై సభ్యుల అభిప్రాయాన్నిబట్టి మండలి అధ్యక్షుడే యీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు."

పాకిస్తాన్ కుచర్యలు

కాశ్మీర్ సమస్య శాశ్వత పరిష్కారం కన్నాడే జరగాలంటూ పాకిస్తాన్ చేస్తున్న వాదాన్ని మలేసియా ప్రతినిధి ప్రస్తావించి, ఒక దెబ్బతో రెండు పక్షులను కొట్టాలని పాకిస్తాన్ చూస్తున్నట్లుగా ఉన్నదంటూ ఇలా అన్నారు:

"నిద్రపోలను నటించడంలో పాకిస్తాన్‌కు దైనా ఉద్దేశం ఉన్నట్లయితే, అది రెండు లాభాలను పొందాలని చూడడమే. భారత దేశంతోగల వివాదాలను ప్రత్యక్ష చర్చల ద్వారా పరిష్కరించుకొంటామని 1962 నవంబర్‌లో చేసిన వాగ్దానం నుంచి తప్పుకుంటూ, కాశ్మీర్‌లో జనవాక్య నిర్ణయం జరగాలన్న 1962కు ముందు వాదాన్ని తిరగతోడడంగా కనిపిస్తోంది.

"ప్రస్తుత యుద్ధవిరమణకు జనవాక్య నిర్ణయాన్ని షరతుగా పెట్టినట్లయితే సంఘర్షణ నివారణకుకాక, దీనిని కొనసాగించడానికే ఒక దేశానికి ప్రోత్సాహం ఇచ్చినట్లు అవుతుంది.

"భద్రతామండలి ప్రస్తుత ఆందోళన యుద్ధవిరమణను సాధించడమే. ఈ విషయం సెప్టెంబరు 4, 6 తేదీల తీర్మానాలలో స్పష్టంగా వుంది. అంతేకాని పాత తీర్మానాలను తిరగదోడడంగాని, భవిష్యత్తులో యీ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని దెబ్బతీయడంగాని, ప్రధాన లక్ష్యం నుంచి దృష్టిని మళ్లించడం గాని కాదు."

యుద్ధ విరమణకు సంబంధించి భారత్ పాకిస్తాన్‌లు రెండూ కొన్ని షరతులను విధించాయన్న ఉత్కంఠ నివేదికలోని అంశాన్ని ప్రస్తావించి, ఉభయ దేశాలకు సమితి కార్యదర్శి ఒకే విధమైన ఉత్తరాలు రాసినప్పటికీ వాటి జవాబులు నిరిచ్ఛిన్నంగా ఉన్నాయని శ్రీ రమణి అన్నారు. భారత దేశం వెంటనే సమాధానం ఇవ్వగా, పాకిస్తాన్ జాప్యం చేసిందనీ, ఈ తేడాకే గల తేడాను నివేదికలో చూపడం సమంజసమనీ అన్నారు.

సెప్టెంబరు 14 వ తేదీనాటి శ్రీ లాల్ బహదూర్ లేఖలోని కొన్ని భాగాలను శ్రీ రమణి చదివి సమితి తీర్మానానికి భారత్ అనుకూలం కాని ఖరీని ప్రదర్శించగా, పాకిస్తాన్ అందుకు భిన్నంగా వ్యవహరించిందన్నారు.

యుద్ధ విరమణ రేఖను తాము దాటమని హామీ ఇవ్వడానికి భారత దేశం మొదటి నుంచీ సిద్ధంగా ఉండగా, పాకిస్తాన్ అలాంటి హామీని ఇవ్వడానికి అంగీకరించలేదన్నారు.

యుద్ధవిరమణకు బేషరతుగా భారత దేశం అంగీకరిస్తూంటే పాకిస్తాన్ అందుకు కొన్ని షరతులను విధించడం శోచనీయమన్నారు.

ఈ సంఘర్షణలో తమ దేశ పౌరులను అనేక మందిని చంపారనీ, యీ పోరువల్ల తమ దేశం ఎన్నో ఇబ్బందులకు గురి అవుతోందని పాకిస్తాన్ న్యాయశాఖామంత్రి చెప్పిన మాటలను శ్రీ రమణి ప్రస్తావించి భారత దేశం కూడా యింత విషాదకర స్థితిని చవిచూడగలదన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

పాక్ స్థావరాలపై భారత విమానాల వీర విహారం

రెండు శత్రు విమానాలు కూల్చివేత; శత్రు శతఘ్ని స్థావరాలు, భారీ శకటాలు ధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: పశ్చిమ పాకిస్తాన్‌లోని చవిండాపై జరిగిన వైమానిక పోరులో భారత విమానాలు రెండు పాక్ సాబర్‌జెట్ విమానాలను కూల్చివేశాయి. సియాల్‌కోట్—పస్రూర్ రైలుమార్గానికి సమీపంగా మధ్యప్రాంతంలో ఈ పోరు జరిగింది.

భారత్‌కు చెందిన ఒక గ్నాట్ విమానం దెబ్బతిన్నది. మన విమాన చోదకుడు, విమానంలోనుంచి, భారతదళాల అధీనంలోవున్న ఒక ప్రాంతంలో సురక్షితంగా దూకివేశాడు.

పస్రూర్‌కు ఈశాన్యంగావున్న శత్రు స్థావరాలపై మన కాన్‌బెర్రా విమానాలు నిన్న విజయవంతంగా బాంబుల వేశాయి.

భారత వైమానికదళ విమానాలు, పశ్చిమ పాకిస్తాన్‌పై వీరవిహారంచేసి, అరు శత్రు టాంకులను, లాహోర్‌రంగంలో నాలుగు, సియాల్‌కోట్ రంగంలో ఏడు, మొత్తం 11 భారీ శకటాలను ధ్వంసం చేసివేశాయి. రెండు పాక్ శతఘ్ని స్థావరాలను కూడా మన విమానాలు నిర్మూలించివేశాయి. పాక్ విమానాలు ప్రతిఘటించలేదు.

ఇచోగిల్ కాల్వపైవున్న ఒక వంతెన కూడా ధ్వంసం చేయబడింది.

అంబాలాలో 3 సార్లు విమానదాడి హెచ్చరిక

అంబాలా, సెప్టెంబరు 20: అంబాలా నగరంలోనూ, కంటోన్మెంట్ ప్రాంతంలోనూ, నిన్న రాత్రి మూడుసార్లు విమాన దాడి హెచ్చరిక సంకేతం యివ్వబడింది.

లుధియానాలో కూడా, సాయంత్రం 7.30 గంటలనుండి 8.20 గంటల మధ్యగా వైమానిక దాడి హెచ్చరిక యివ్వబడినట్లు అక్కడనుండి వార్త అందింది.

పశ్చిమ జర్మనీ ఫెడ్రల్ ఎన్నికలు

ఎర్హార్ పార్టి ఘనవిజయం

బాన్, సెప్టెంబరు 20: పశ్చిమ జర్మనీ ఫెడ్రల్ ఎన్నికలలో ఛాన్సలర్ ఎర్హార్డ్‌కు చెందిన క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టి ఎవ్వరూ వూహించనంత ఘన విజయాన్ని సాధించింది. పోలు జరిగిన వోట్లలో నూటికి 47.5వోట్లతో వచ్చిన ఈ విజయం శ్రీ ఎర్హార్డ్‌కు వ్యక్తిగత విజయంగా భావిస్తున్నారు.

ఈ ఎన్నికలో ఈయన ప్రతిపక్షం సోషల్ డెమొక్రాటిక్ పార్టీ వోడిపోవటం సంగతి అలా వుంచి, తన పార్టీలో తన నాయకత్వం పట్ల విముఖంగా వున్న శక్తివంతమైన కొన్ని వర్గాలు కూడా గట్టిగా దెబ్బతిన్నవి.

"ఇది జర్మనీ ప్రజాస్వామ్యానికి విజయం. నేను ఆశించిన దానికి మించిన విజయం" అని శ్రీ ఎర్హార్డ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు హెర్ బ్రాంట్ మాట్లాడుతూ క్రిస్టియన్ డెమొక్రాట్లకు ఇది పూర్తి విజయం కాదన్నారు. పాత సంప్రదాయ ప్రభుత్వంలోని పార్టీల నోట్లు కొన్ని తగ్గాయన్నారు.

—:o:—

శ్రీ హాథీరామ్‌జీ మఠం మహంతి సస్పెన్షన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్య

తిరుపతి, సెప్టెంబరు 17: తిరుపతిలోని శ్రీ హథీరామ్‌జీ మఠంలో తాత్కాలిక మహంతిగా ఉన్న శ్రీ దిగ్దర్శనరాజేంద్ర రామదాసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. భారతదేశంలో పెద్ద, సంపన్నమైన మఠాలలో శ్రీ హథీరామ్ మఠం ఒకటి. ఈ మఠానికి దేశమంతటా కోట్ల రూపాయల విలువగల ఆస్తులు ఉన్నాయి.

మఠం ఆస్తుల దుర్వినియోగం, తన హోదాకు తగినట్లు విధులను నిర్వహించలేదనే ఆరోపణలు మొదలైనవాటిని దర్యాప్తు చేసేందుకు ముందుగా మహంతిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వు జారీచేశారు.

తిరుపతిలోని, మఠ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ సూర్యారావు నాయుడు తీసుకున్నారు.

శ్రీ హాథీరామ్‌జీమఠం మహంతులే ఇటీవల వరకు 90 ఏండ్లపాటు తిరుపతి దేవస్థానానికి సర్వహక్కులతో ధర్మకర్తలుగా ఉండేవారు. దేవస్థానం ఆస్తులు దుర్వినియోగం జరుగుతున్నాయనే ఆరోపణపై దేవస్థానం నిర్వహణను ధర్మకర్తల సంస్థానికి నప్పగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక శాసనంచేసింది.

గ్రామీణ స్వచ్ఛంద దళాల వినియోగం

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం: శాంతిరక్షణ, అధికాహారోత్పత్తి సాధనలకు చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 20:

రాష్ట్రంలో శాంతి రక్షణకు, అధికాహార రోత్పత్తిని సాధించేందుకు గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు నిశ్చయించింది

ముఖ్యమంత్రి శ్రీకామరాజ్ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతను రాష్ట్ర మంత్రివర్గం నేటి ఉదయం సచివాలయంలో సమావేశమైంది.

పై లక్ష్యాలను సాధించడంలో గ్రామీణ స్వచ్ఛంద దళాన్ని వినియోగించుకోవేందుకు తీసుకొనే చర్యలను గురించి జిల్లాపరిషత్తుల పంచాయితీ సమితుల పంచాయతీల అధ్యక్షులతో చర్చించడానికి మంత్రులు వచ్చేవారం జిల్లాలలో పర్యటించాలని కూడా మంత్రివర్గం భావించింది.

జంట నగరాలలో వెలకు రెండు వేల మంది వంతున పౌరరక్షణ చర్యలలో శిక్షణ ఇవ్వాలని కూడా మంత్రివర్గం నిశ్చయించింది. తదనంతరం పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్‌లాల్ యీ శిక్షణ యిస్తారు. ఈ శిక్షణను మొత్తం ఇరవై వేల మందికి యిస్తారు. ఇంతవరకు హైదరాబాదులో లేక ప్రాంతంగా ప్రకటించ లేదు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా దుర్మరణానికి సంతాపం తెలుపుతూ మంత్రివర్గం మరో తీర్మానం చేసింది.

—:o:—

విజయవాడ జ్యూట్ వర్తకుల సంఘం

రక్షణనిధికి రు 5111 11 లు కానుక

విజయవాడ, సెప్టెంబరు 16: విజయవాడ జ్యూట్ ట్రేడర్స్ అసోసియేషన్ వారు భారతప్రధానికిచ్చే రక్షణనిధికిరు5111.11లు పంపారు.

ఇవి చదివేరా?
విద్యార్థులకు:-మీ పిల్లల బాగుకై పనికొచ్చే కొన్ని వందల ఉపయోగ విద్యా వివరాలు రూ.5-00
చేతిపనులు:-ధనసంపాదనకు పనికొచ్చే అనేక వందలమంది సిరులు చేసే సులభ మార్గాలు రూ.3-50
మంత్రశక్తి:-మీకోర్కెలు సిద్ధింపజేసే అనేక మంత్రతంత్రాలు గొప్ప రహస్యాలు, సాధన మార్గాలు రూ.3-50
జీవితరహస్యాలు: మీదాపుర్వజన్మ సూచికి వెంటనే తెలుసుకోవడగ అనేక కామసూత్రాలు రూ.3-50
యువతి-స్త్రీలను గురించి తెలుసుకోవడగ అనేక మంచి కుతూహల విషయాలు. రూ. 3-50.
సంతానము:-అవసరం లేనపుడు గర్భం రాకుండా 60 నవీన సులభ మార్గాలు రూ.3-50
పోస్టుఖర్చులుదితం, దేశసేవ ప్రచురణలు, ఏబూరు. ఆంధ్రకు వ్రాస్తే వి.పి.పోస్టుద్వారా పంపబడును.

కలసిన కన్నులు ఏమన్నవి? మన ముసిముసి నవ్వులు ఏమన్నవి?
కలసిన కన్నులురమ్మన్నవి మనయిరువురి నొకటై పొమ్మన్నవి?
గోకుల్ ఆర్ట్ థియేటర్స్
విశాలహృదయాలు
కుటుంబసమేతంగా చూడండి!

ఇకముందు ముడీస్ టీ వాడండి!
తాజా గుణమునకు సాటిలేనిది—అతి రుచికరముగా చేయబడినది
• సురక్షితమైన ప్యాకింగు
• సంపూర్ణమైన రుచిని కాపాడుట కొరకు, అన్ని రకముల మరియు అన్ని సైజుల ముడీస్ ప్యాకెట్లు మార్చేసి, పైన అట్ట పెట్టెతోను లోన నంచి తోను తయారు చేయబడినవి.
Best MUDIS Blend TEA
ముడీస్ టీ చాలమంచి రుచికరం
సొమ్ములకు ఎక్కువ ఫలదాయకం
TEL

సంగీతమయం
60 వ రోజు
తోలితవలపే పలి పలే పిలిచే యెదలో సందడి చేసే
ఆలయాన వెలసిన ఆదేవునికిది ఇల్లాలే యీజగతికి జీవనజ్యోతి
మావూరు మదరాసు నావేరు రామదాసు
మావూరు బొంబాయి నావేరు రాఘవాయి
ఖుషి ఖుషి చేస్తే నే కలుగు హుషారు బలే బలే పాడుసులే వలపు సితార
భళారే భళిరుడ వీవేరా పహారా భిరుడ వీవేరా
ఓమ్మనుచేసి ప్రణయము పోసి అడేపు నికిది వేడుకా
కన్నుల్లో మసకమసకలు కనిపించని గుండెల్లో గుసగుసలు రేపించు
పద్మనాభం సమర్పించు
రేఖా & మురళీ ఆర్ట్స్ వారి
దేవత
దర్శకత్వం K. హేమాంబరధరరావు
నిర్మాత B. పురుషోత్తం
నాకు నువే కావాలిరా నీకు నేను కావాలిరా
VIJAYA PUBLICITIES
మోణో రిలీజ్

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
టెండరు నోటీసు నెం 21
మూసారంబాగ్ డివిజన్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారి చే క్రింద తెలిపిన పనికి సీలుచేసిన కవర్లలో టెండర్లను రిజిస్టర్డు పోస్టు, ఆఫీసులో 1965 సంవత్సరం 29 వ తేదీ సోమవారము ఉదయము 11 గంటలకు పబ్లిక్ కంట్రాక్టుగా విడివిడిగా పంపబడునున్న నోటీసులందు వివరించిన కార్యక్రమములను నడుపుటకు సమావేశమగును.
కంపెనీ షేర్ ట్రాన్సఫర్ పుస్తకము మరియు మెంబర్ల రిజిస్టరును, 1965 నవంబరు 22 వ తేదీ నుండి 1965 డిసెంబరు 6 వ తేదీ వరకు (రెండుదినములు కలిపి) మూసియుంచబడును.
బోర్డువారి అనుమతితో,
ఫర్ ది ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లి.,
ఫర్ ప్రొ ఎం. జి. జెన్సిన్,
(సం) ఎం రామన్న,
మేనేజింగ్ సెక్రటరీ, మేనేజింగ్ ఏజంట్స్.
తేది 12—9—1965, ఎమ్మిగనూరు.
గమనిక: సమావేశమునకు హాజరై వోటు చేయు హక్కు గల ప్రతి సభ్యుడు, తనకు బదులుగా వోటు చేయుటకై ఒక ప్రాక్సీని నియమింపవచ్చును. ఈ ప్రాక్సీ కంపెనీ సభ్యుడుగా నుండనక్కరలేదు.

అంధ్రయూనివర్శిటి వారు
టెండరు నోటీసు
నెం AAI-55/31 తేది 15-9-65
ఆంధ్రా యూనివర్శిటి ఆవరణలో అతిథి గృహము (గెస్ట్ హౌస్) పిల్మంటుకు సీలు వేసిన టెండర్లు రిజిస్టర్ అంధ్రా యూనివర్శిటి, వారివారిచే 12-10-1965తేదీ సాయంత్రము 4 గంటల వరకు కొరిడ చున్నవి. షెడ్యూళ్లు మరియు స్పెసిఫికేషనులు దరకాస్తు చేస్తూ వాటి ఖరీదు క్రింద రు. 150/-లు చెల్లించి రిజిస్టార్‌వారిచ్చి నుండి పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళు 22—9—65 తేదీనుండి యివ్వబడు.
ఎ ఎస్ సీతారామయ్య,
అసిస్టెంట్ రిజిస్టార్ (కాంట్రాక్ట్స్)
యూనివర్శిటి ఆఫీసు.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ ప్రాజెక్టు డిపార్టుమెంటు నాగార్జునసాగర్ ప్రాజెక్టు
మూసివేసిన కవర్లలోపల టెండరు నోటీసు నం. 17/5 66
ఈ దిగువ నుదహరించిన పనులకు టెండర్లు తీసుకొనుట తేది 30—9—65 తేదీ సాయంకాలము 4—00 గం.ల వరకు పొడిగింపబడినది.
పనులు: (1) నాగార్జునసాగర్ కుడికాలువ త్రవ్వకము మై 121—6—613నుండి 122—1—613 వరకు.
(2) నాగార్జునసాగర్ కుడికాలువ త్రవ్వకము మై 122—1—613 నుండి మై 122 5 283 వరకు.
(3) నాగార్జునసాగర్ కుడికాలువ త్రవ్వకము మై. 122- 5 283 నుండి మై 123- 3-273 వరకు.
(4) నాగార్జునసాగర్ కుడికాలువ త్రవ్వకము మై. 123-3-273 నుండి మై 123—7-273 వరకు.
దరఖాస్తు ఫారములు తీసుకొనుట తేదీ 9-65.
షెడ్యూలు ఫారములు సప్లయి చేయుతేదీ 5 10-65
పైన నిబంధనలన్నియు ప్రత్యేకముగా ప్రచురించిన టెండరు నోటీసు నెంబరు 17/65 66 ప్రకారం.
(సం) ఎ వి రామనరాజు
మూసారంబాగ్ డివిజన్ ఇంజనీర్
నాగార్జునసాగర్ కాలువలవర్కులు, లింగంగుంట

ధ్వంసమైన శత్రుటాంకులు శతఘ్నులు గుట్టపడిన దృశ్యం

చాంబ్, సియాల్‌కోటరంగంలో విజయాలు మన సేనల పరాక్రమానికి నిదర్శనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: చాంబ్, సియాల్‌కోట రంగాలలో జరిగిన పోరాటంలో పాకిస్తాన్ దళాలు ఘోర పరాజయం పొంది, చిన్నాభిన్నమయిన చిన్నాలు పస్పష్టంగా నిపిస్తున్నాయని యుద్ధరంగానికి వెళ్లిన ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా విలేఖరి శ్రీ చక్రపాణి తెలియచేస్తున్నారు.

శత్రువు మన దళాలతో తలపడినప్పుడల్లా మన సేనలు శత్రుసేనలను చిన్నాభిన్నం చేశాయి.

సియాల్‌కోట రంగంలో ఒకచోట శత్రువు ఉపయోగించిన అమెరికన్ టాంకులు, ఇతర వాహనాల శిథిలాలు ఎక్కడపడితే అక్కడ కనిపించాయి. అక్కడక్కడ శత్రు సేనలు వినియోగించిన చిన్నతరహా ఆయుధాల శిథిలాలు కూడా కనిపించాయి. రెండు రోజులక్రితం అక్కడ జరిగిన భీకర పోరాటం ఫలితమే ఆ శిథిలాలని మనసైనికులు చెప్పారు. తమ ప్రతిష్ఠకు అవమానమనుకున్న సియాల్‌కోట రంగంలో పాకిస్తాన్ 100 టాంకులనుపైగా గుప్పించింది.

ఒక్కరోజు పోరాటంలో సియాల్‌కోట రంగంలోనే మన దళాలు 52 శత్రు టాంకులను మట్టుపెట్టాయి. ఈ పోరాటంలో మనం కేవలం ఆరు టాంకులే కోల్పోయాము.

ఒకప్పుడు చాంబ్ రంగంలో అజేయంగా కనిపించిన శత్రుసేనను మన దళాలు వెనక్కి తరిమివేశాయి. ఇప్పుడు శత్రుదళాలు ఆత్మరక్షణలో మునిగివున్నాయి.

ఇతర విలేఖరులతో పి.టి.ఐ. విలేఖరి సియాల్‌కోట రంగంలో ఒక ప్రాంతానికి వెళ్లేసరికి అక్కడికి కొంత దూరంలో ఒక చోట టాంకుల యుద్ధం మోత వినబడుతూనే ఉన్నది. కందకాలలోను, ఇతరత్రా ఉన్న మన సైనికుల స్థైర్యం విలేఖరులకు ఆశ్చర్యం కలిగించింది.

దళాధిపతి పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ మన సేనల ఘన విజయాలకు కారణంవారికి ఇవ్వబడిన శిక్షణే అన్నారు. దీనికంటే ముఖ్య కారణం మనవారి ధైర్య సాహసాలేనని ఆయన తెలియజేశారు. పత్రికా విలేఖరులు దళాధిపతితో మాట్లాడుతుండగానే శత్రు విమానాలు నాలుగు సాబర్ జెట్‌లు ఈ ప్రాంతంలోకి ఎగిరివచ్చాయి. అవి క్రిందుగా ఎగిరివచ్చినప్పుడు మన సేనలు శతఘ్నులతో కాల్పులు జరిపారు. నాలుగు వేపులా పొగలు కమ్ముకొనియాయి. శత్రు విమానాలు ఎటో ఎగిరిపోయాయి.

ఈ సంఘర్షణలో మనవేపు ఇద్దరు అధికారులకు స్వల్పంగా గాయాలు తగిలాయి. వారికి అక్కడికక్కడే చికిత్సచేశారు. ఇటువంటి సంఘర్షణలు జరిగినప్పటికీ మనవారు చిరునవ్వుతోనే పోరాటంలో పాల్గొంటున్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-2 Editor: S. Sambhu Prasad. Phone Vijayawada 2667 2660.